18 సూర్య వ వసంతంలోకి ...

www.suryaa.com

రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్

మంగళవారం 19 నవంబర్ 2024 | పేజీలు : 10


# సమన్వయంతో పనిచేసి... జిల్లాను అగ్రస్థానంలో నిలుపుదాం

- అధికారులతో సమీక్షా సమావేశంలో కలెక్టర్ నారాయణ రెడ్డి





రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 18) : జిల్లా అధికారులు సమన్వయంతో పని చేసి రంగారెడ్డి జిల్లాను రాష్ట్రం లోనే అగ్రస్థానంలో ఉండేవిధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఆధికారులను ఆదేశించారు. మిగతా 2లో

కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూ

# ప్రజల్లో చైతన్యం తీసుకొస్తాం

కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి





తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( నవంబర్ 18): ఆరు గ్యారెంటీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. సోమవారం తుర్క యంజాల్ మున్సిపాలిటి పరిధిలోని మన్నెగూడ వేద కన్వెన్షన్ హాల్లో బిజెపి వర్క్ షాప్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను బందు పెట్టి, ప్రజలకు ఇచ్చిన హామీలను మర్చిపోయా విధంగా మూసి ప్రక్షాళన అనే దుకాణాన్ని తెరిచి నిరుపేద కుటుంబాల జీవితాలతో ఆడు కుంటున్నారని విమర్శించారు. మిగతా 2లో

# ప్రజా ప్రభుత్వానికి అండగా నిలవాలి

స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్





కొడంగల్, నవంబరు 18 (మేజర్ న్యూస్): ప్రజా ప్రభుత్వానికి ప్రతీ ఒక్కరూ అండగా నిలవాలని తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. సోమవారం కొడంగల్ పట్టణంలోని రాఘవేంద్ర గార్డెన్‌లో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంగీత, నాటక అకాడమీ చైర్‌పర్సన్ ప్రొఫెసర్ అలేఖ్య పుంజల బృందం ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలపై వివరించారు. మిగతా 3లో

# గత పాలకుల తప్పిదాలు మేము చెయ్యము

▶▶ అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్నాం : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (నవంబరు 18):

తెలంగాణ రాష్ట్రాన్ని పాలించిన గత పాలకుల మాదిరిగా తాము తప్పులు చేయబోమని, అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని జానమ్మ చెరువు సుందరీకరణ కోసం రూ.2 కోట్లతో నిర్వహించబోయే పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని 10వ వార్డు కౌన్సిలర్ శ్రావణి జానమ్మ చెరువు అభివృద్ధి కోసం ఎంతో కాలంగా ప్రయత్నిస్తున్నా గత పాలకులు ఆమెకు సహకరించకపోవడం శోచనీయమన్నారు. అభివృద్ధి విషయంలో రాజకీయాలు పక్కనబెట్టి ముందుకు పోయినప్పుడే ప్రజలకు స్వచ్ఛమైన పాలన అందించవారవుతామని అన్నారు. మిగతా 2లో

లగచర్ల ఘటనలో అమాయక గిరిజనులపై

# అక్రమ కేసులు సరైంది కాదు

▶▶ రాజకీయ పార్టీల స్వలాభం కోసం పావులుగా వాడుకున్నారు

▶▶ లగచర్ల ఘటనపై జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు హుస్సేన్ నాయక్ ఆరా

▶▶ ఫార్మా భూ సేకరణకు సంబంధించిన పరిణామాలపై వివరాల సేకరణ



బొంరాస్‌పేట్ / కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 18): వికారాబాద్ జిల్లా దు ద్యాల మండలం లోని లగచర్ల ఘటనలో అమాయక గిరిజనులపై అక్రమ అరెస్టులతో కేసులు నమోదు చేయడం సరైంది కాదని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాట్రోతు హుస్సేన్ నాయక్ అన్నారు. మిగతా 3లో

# కంపుకొడుతున్న తుమ్మ చెరువు

- కలుషితమవుతున్న భూగర్భ జలాలు - అనారోగ్యాల పాలవుతున్న స్థానిక ప్రజలు

- తుమ్మ చెరువులో చెత్తవేసే వారికి జరిమాన విధించాలి



మేడ్చల్, మేజర్ న్యూస్ (నవంబర్ 18) :మేడ్చల్ పట్టణంలోని గ్రంథాలయం సమీపంలో ఉన్న తుమ్మచెరువు దుర్గంధభరితంగా తయారైంది. తుమ్మ చెరువుకు సమీపంగా నివాసముండే స్థానిక ప్రజలు తుమ్మ చెరువులో వ్యర్థాలు, చెత్తను ఇష్టాను సారంగా పడేస్తుండటంతో తుమ్మ చెరువులో ఉన్న నీరు పచ్చగా మారి కంపు కోడుతోంది. మిగతా 3లో

# ప్రతి ఒక్కరు దైవ చింతనతో మెలగాలి : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**- ము,షిపల్లి లో నవ నర్సింహా స్వామీ దేవాలయ పున:నిర్మాణశీకు పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే శంకర్**



జిల్లేడ్ చౌదరిగూడెం, నవంబరు 18, (మేజర్ న్యూస్):ప్రతి ఒక్కరు దైవ చింతనతో భక్తి మార్గంలో నడవాలని ప్రజల కు భక్తి తోనే ముక్తి కలుగుతుందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం నాడు మండలంలోని ముష్టిపల్లి గ్రామంలో చేపడుతున్న నవ నర్సిహ్మా స్వామీ దేవాలయం పున:నిర్మాణం కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో నర్సిహ్మా స్వామీ దేవాలయం నిర్మాణం చేపట్టడం మంచి కార్యక్రమామని గ్రామస్థులందరు ఐక్యమత్యంతో దైవ కార్యములో పాల్గొని భక్తి మార్గంలో నడుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమలో షాద్ నగర్ నియోజక వర్గం ఒబిసి సెల్ కన్వీనర్ నాయినోనిపల్లి చంద్రశేఖర్, తుమ్మలపల్లి మాజీ ఎంపిటిసి పిట్ట రజిత, వీరన్నపేట సలీం, ఎదిర మాజీ సర్పంచ్ రాపోల్ బాలరాజ్, వేణుగోపాల్, గుంజల్ పహాడ్ మాజీ ఎంపిటిసి సి. సత్యనారాయణ రెడ్డి, గ్రామాస్థులు పాల్గొన్నారు.

# అగ్నికి ఆహ్వానం పలుకుతున్న ప్లాస్టిక్ గోడౌన్లు

- అనుమతులు ఉండవు–నిబంధనలు పాటించరు
- జల్ పల్లిలో భారీ అగ్ని ప్రమాదం
- మంటలతో మూడు గోడౌన్లు దగ్ధం
- నాలుగు ఫైర్ ఇంజన్లతో మంటలను ఆర్పిన అగ్నిమాపక సిబ్బంది







జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 18):జల్ పల్లి మున్సిపాలిటీ పరిధిలో ప్లాస్టిక్ గోడౌన్లు అగ్నికి ఆహ్వానం పలుకుతున్నాయి. విచ్చలవిడిగా వెలిసిన ప్లాస్టిక్ గోడౌన్లు వాటిని కొనసాగిస్తున్న యజమానులు అటు పోలీసులు ఇటు మున్సిపల్ అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా దందాలు కొనసాగిస్తూ, మున్సిపల్ ఆదాయానికి గండి కొడుతున్నారు. అసలే ప్లాస్టిక్,అందులో చిప్స్ కంపెనీలు, 50 కి పైగా కార్మికులు, చిన్న పొరపాటు జరిగిన పెద్ద ప్రమాదమే జరుగుతుందన్న విషయాలను లెక్కచేయకుండా ఇలాంటి అగ్ని ప్రమాదాలకు ఆహ్వానం పలుకుతున్నారు. జల్ పల్లి మున్సిపాలిటీ తుల్జా భవాని బార్ సమీపంలో రాజేంద్రనగర్ మైలార్దేవ్ పల్లి ప్రాంతానికి చెందిన మునిఅప్ప, అదే ప్రాంతానికి చెందిన మల్లేష్, లక్ష్మీగూడకు చెందిన జన్కో, వీరు ముగ్గురు కలిసి కొన్ని సంవత్సరాల క్రితం తుల్జా భవాని బార్ సమీపంలో మూడు ప్లాస్టిక్ గోడౌన్లు ఏర్పాటు చేసుకున్నారు. అందులో చిప్స్ తయారీతోపాటు, ప్లాస్టిక్ గోడౌన్లను కూడా ఏర్పాటు చేసుకున్నారు.ఆ గోడౌన్లో 50 మంది కార్మికులు పనిచేస్తున్నారు. అయితే ఈ నెల 17న ఆదివారం రాత్రి 12గంటలకు కరెంట్ షాక్ సర్క్యూట్ కారణంగా గోడౌన్లో నిప్పులు చెలరేగి ఒక గోడౌన్ నుంచి మరో గౌడన్ కు మంటలు వ్యాప్తి చెంది మొత్తం మూడు గోడౌన్లు మంటలకు పూర్తిగా దగ్ధమయ్యాయి. దీంతో అక్కడున్న స్థానికులు భయాందోళనకు గురై పహాడీ షరీఫ్ పోలీసులకు, మున్సిపల్ అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు,జల్ పల్లి మున్సిపల్ అధికారులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు.నాలుగు ఫైర్ ఇంజన్లతో అగ్నిమాపక సిబ్బంది 6గంటలు శ్రమించి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని, ఆస్తి నష్టం 60 లక్షల వరకు జరిగిందని గోడౌన్ల యజమానులు తెలియజేశారు.గోడౌన్లు పూర్తిగా దగ్ధం కావడంతో అందులో గల భారీ పనిముట్లు పూర్తిగా ఖాళీ దగ్ధమయ్యాయని తెలిపారు. అయితే జల్ పల్లి మున్సిపాలిటీలో ప్లాస్టిక్, కెమికల్స్, ప్లాస్టిక్ సంచుల గోడౌన్ల లాంటి పరిశ్రమలు వెలిసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని జల్ పల్లి ప్రజలు అంటున్నారు. అందుకుగాను కొంతమంది నాయకులు, మున్సిపల్ సిబ్బంది వారికి అండగా ఉంటూ మున్సిపల్ ఆదాయానికి అడ్డుగా నిలుస్తున్నారని తెలుపుతున్నారు. మున్సిపల్ ఆదాయానికి గండి కొడుతూ, అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా వెలసిన, ప్లాస్టిక్ గోడౌన్లపై, ప్లాస్టిక్ పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు ఆ ప్రాంత ప్రజలు.



### చర్యలు తీసుకుంటాం...

జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్

జల్ పల్లి మున్సిపాలిటీలో ఉన్న పరిశ్రమల న్నింటినీ పరిశీలిస్తాం... మున్సిపల్ అనుమతులు లేకుండా మున్సిపల్ ఆదాయానికి గండి కొడుతున్న పరిశ్రమలకు నో టీసులు అందిస్తాం.అలాగే ప్రజల ప్రాణాలకు ఇబ్బంది కలిగించే ప్లాస్టిక్ గోడౌన్లు, కెమికల్స్, ప్లాస్టిక్ సంచుల పరిశ్రమలపై చర్యలు తీసుకుంటాం.

# మత్స్యకారులకు చేప పిల్లలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కాలె యాదయ్య



షాబాద్ మేజర్ న్యూస్ ( నవంబర్ 18 ) : షాబాద్ మండలంలోని పహిల్వాన్ చెరువులో మరియు చందనవెల్లి గ్రామంలోని చెరువులో, చేవెళ్ల నియోజకవర్గం శాసనసభ్యులు గౌరవ శ్రీ కాలే యాదయ్య , రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ఎలుగంటి మధుసూధన్ రెడ్డితో మరియు మత్స్యకార జిల్లా అధికారి పూర్ణిమతో కలిసి చేప పిల్లల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. యొక్క కార్యక్రమంలో షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కావలి చంద్రశేఖర్ ,మాజీ ఎంపీటీసీలు కుమ్మరి చెన్నయ్య, గుండాల అశోక్, మాజీ సర్పంచులు మొహమ్మద్ ఖాజామియా పటేల్, మహేందర్ గౌడ్ ,నర్సింలు, రవీందర్ నాయక్, మరియు నాయకులు దండు రాహుల్, సుభాష్ రెడ్డి, సంజీవరెడ్డి ప్రభాకర్ రెడ్డి కృష్ణారెడ్డి ,మొహమ్మద్ కుదూస్ ,జంగయ్య ,ప్రభాకర్ రెడ్డి ,చేవెళ్ల స్వామి, సత్తయ్య, వెంకటేష్ ,కృష్ణ, శ్రీరాములు, మాధవరెడ్డి, మహమ్మద్ అక్బర్ బాషా, అన్వర్ , ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ననాజ్ పురం లింగం, శ్రీనివాస్, వెంకటయ్య ,గౌరీశ్వర్ ,మల్లేష్, నర్సింలు ,కృష్ణ మరియు ముదిరాజ్ సంఘం నాయకులు అధికారులు పాల్గొనడం జరిగింది.

### కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూ

# ప్రజల్లో చైతన్యం తీసుకొస్తాం

***మొదటిపేజీ తరువాయి...*** సమస్యల మీద ప్రశ్నిస్తుంటే సీఎం రేవంత్ రెడ్డి జవాబు చెప్పకుండా వ్యక్తిగతంగా విమర్శలు చేయడం సరి కాదన్నారు.బిజెపి పార్టీ మూసికి వ్యతిరేకం కాదని,హైడ్రా పేరుతో పేద ప్రజల ఇండ్లను కూల్చడం సరికాదని తెలిపారు. టిఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీలు చేసిన కుంభకోణాలను బయటపెడితే వ్యక్తిగతంగా బురద చల్లడం ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.ఆరు గ్యారెంటీ ల పేరుతో ప్రజలను సీఎం రేవంత్ రెడ్డి మోసం చేశారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజల్లో చైతన్యం తీసుకొస్తామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, మహబూబ్ నగర్ ఎం పి డీకే అరుణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు బంగారు శృతి, ప్రేమేందర్ రెడ్డి, కాసం వెంకటేశ్వర్లు, ఎమ్మెల్సీ ఏబీఎన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు, మాజీ ఎం ఎల్ ఎ లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి, రాష్ట్ర ఎన్నికల క్రమశిక్షణ కమిటీ సభ్యులు బోసుపల్లి ప్రతాప్, రాష్ట్ర ఎస్సీ మోర్చా కోశాధికారి బచ్చిగళ్ళ రమేష్, రాష్ట్ర నాయకులు నోముల దయానంద గౌడ్, మున్సిపాలిటీ అధ్యక్షులు తూళ్ళ నరసింహ గౌడ్, కౌన్సిలర్ కరాడి శ్రీలత అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో పనిచేసి... జిల్లాను అగ్రస్థానంలో నిలుపుదాం

***మొదటిపేజీ తరువాయి...*** సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయా భవనంలోని సమావేశమ మందిరంలో కలెక్టర్ జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులందరూ సమయ పాలన పాటించాలని అదేవిధంగా తమ కార్యాలయంలో ప్రతి వారం ఆయా శాఖల పురోగతిపై సమీక్షించుకోవాలని, లక్ష్యాలను అధిగమించకపోవడానికి గల కారణాలు తెలుసుకొని ఆ పనులపై దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. పెండింగు పనులను ముందుగా పరిష్కరించాలని, ఒక శాఖను ఇంకో శాఖ వారు సమన్వయం చేసుకొని రాష్ట్ర స్థాయిలో రంగారెడ్డి జిల్లాకు మంచి పేరు తేవాలని దీనికి అధికారులు కృషి చేయాలని అన్నారు. ప్రతి పనిలో అంకిత భావం, నిరుపేదలకు సహాయం చేసే తన ఉద్యోగ ధర్మన్ని నేరవేర్చుకోవాలని అన్నారు. ఏ విషయం నిర్లక్ష్యత ప్రదర్శించవద్దని అధికారులకు తెలపారు. ఫీల్డ్ లో పర్సనల్ గా వారంలో 3 రోజులు ఖచ్చితాం వెళ్ళి కింది స్థాయిలో శాఖాపనితీరును పరిశీలించి తగు ఆదేశాలు సిబ్బందికి ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాను అన్ని రంగాలలో ముందుకు తీసుకువెళ్ళాలని, ఏ మాత్రం ఫైల్స్ పెండింగ్ పెట్టకుండా రూల్ ప్రకారం పనుల చేయాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రతీమా సింగ్, డిఆర్ఓ సంగీత, ఏఓ సునిల్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# గత పాలకుల తప్పిదాలు మేము చెయ్యము



***మొదటిపేజీ తరువాయి...*** జానమ్మ చెరువు సుందరీకరణలో భాగంగా టీయూఎఫ్ఐసీడీ ద్వారా రూ.2 కోట్లతో చెరువు కట్టపై వాకర్స్ ట్రాక్‌తో పాటు ప్లాట్‌ఫాం, రెయిలింగ్ ఏర్పాటు జరుగుతుందన్నారు. దశల వారీగా రానున్న రోజుల్లో షాద్‌నగర్ మినీ ట్యాంక్‌బండ్‌గా జానమ్మ చెరువును సుందరీకరిస్తామని అన్నారు. స్థానిక ప్రజలకు అహ్లాద వాతావరణంతో పాటు కొత్త అనుభూతిని అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరేందర్, కమిషనర్ చీమ వెంకన్న, కౌన్సిలర్ శ్రావణి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

సమాజసేవలో పాల్గొనాలి..

బాధ్యత గల పౌరులు సామాజిక సేవా కార్యక్రమాల్లో తమవంతుగా పాల్గొని తమ దాతృత్వాన్ని చాటుకోవడంతో భవిష్యత్ తరాల వారికి ఆదర్శంగా నిలుస్తారని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. దాతల సహకారంతో షాద్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణం చేపట్టాలన్న ఎమ్మెల్యే ఆశయానికి ఆకర్షితులైన పట్టణానికి చెందిన ఆద్య డెంటల్ ఆసుపత్రి యాజమాన్యం రంజిత తన భర్త ఉపాధ్యాయుడైన గిరితో కలిసి ఐదు లక్షల రూపాయల చెక్కును ఎమ్మెల్యేకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే స్వగ్రామానికి చెందిన వారిమైన మేము ఆయన ఉన్నత ఆశయానికి తమవంతుగా ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కొంకళ్ల చెన్నయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు విశ్వం, కృష్ణారెడ్డి, చంద్రశేఖర్, మాజీ ఎంపీపీ ప్రకాశ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వానికి అండగా నిలవాలి

**మొదటిపేజీ తరువాయి...**
విజయోత్సవ కార్యక్రమానికి తాండూర్, పరిగి ఎమ్మెల్యేలు మనోహర్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, ఎస్పీ నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్‌లు లింగ్యానాయక్, ఉమాశంకర్‌ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమాహారతి, సంగీత నాటక అకాడమీ చైర్‌పర్సన్ ప్రొఫెసర్ అలేఖ్య పుంజల, ఫైనాన్స్ కమిషన్ సభ్యుడు రమేశ్, వైద్య కార్పోరేషన్ చైర్‌పర్సన్ కల్వ సుజాత, కాంగ్రెస్ కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ ఉషారాణి, వికారాబాద్, నారాయణపేట జిల్లాల గ్రంథాలయ సంస్థ చైర్మన్‌లు రాజేశ్‌రెడ్డి, వార్ల విజయ్‌కుమార్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయడం జరిగిందన్నారు. ఇది రాజకీయ వేదిక కాదని, అధికారిక కార్యక్రమం అయినా నిజాలను ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. గత ప్రభుత్వ హాయంలో ఓ కుటుంబం అధికారం, ధన దాహానికి తెలంగాణ ఆగమై అప్పుల పాలైందన్నారు. ప్రజలు మార్పును కోరుకున్నారని, తమ మనసులోని బాధను ఓటు రూపంలో తీర్పు ఇవ్వడంతో ప్రజాప్రభుత్వం ఏర్పడిందన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన డిసెంబరు 7, 2024 నాటికి సంవత్సరం పూర్తవుతుందని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే ఆరు గ్యారంటీల్లో మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం జరిగిందన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం కింద అందించే చికిత్సల సంఖ్యను మొత్తం 1835కి పెంచడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలకు కట్టుబడి రూ.500కే వంట గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను ప్రభుత్వం అందిస్తుందన్నారు. పేద, బడుగువర్గాల సొంత ఇంటి కలను నెరవేర్చేందుకు ప్రతీ నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అభయ హస్తం హామీల అమలు కోసం ప్రజాపాలన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలో స్కిల్ యూనివర్సిటీకి అనుబంధంగా ఐటీఐని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. నిరుద్యోగులకు భరోసా కల్పించేందుకు ప్రభుత్వం జాబ్ క్యాలండర్‌ను విడుదల చేసిందన్నారు. గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా పలు


కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

చర్యలు తీసుకుందని తెలిపారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలను ప్రోత్సహించేందుకు నూతన విదానాన్ని రూపోందించడం జరిగిందన్నారు. ఈ ఏడాది కాలంలో ప్రభుత్వం మొత్తం 8 మెడికల్ కళాశాలలకు కేంద్రం నుంచి అనుమతులు సాధించిందన్నారు. ప్రభుత్వ ఆస్తులు, చెరవులు, పార్కులు కబ్జాకు గురి కాకుండా భవిష్యతుత తరాల మేలు కోసం హైడ్రాను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. ఏడాది పాలనలో తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తుకు అడుగులు పడ్డాయన్నారు. ఈ అడుగులు పరుగుగా మారి తెలంగాణ రాష్ట్రం బంగారు తెలంగాణగా మారుతుందన్నారు.

# లగచర్ల ఘటనలో అమాయక గిరిజనులపై అక్రమ కేసులు సరైంది కాదు


రోటీ బండ తండాలో గిరిజనులతో మాట్లాడుతున్న
జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాట్రోతు హుస్సేన్ నాయక్

**మొదటిపేజీ తరువాయి...**
ఫార్మా భూ బాధితులు జాతీయ ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు చేయడంతో సోమవారం ఆయన రోటిబండ తండా, లగచర్ల గ్రామంలో పర్యటించారు. ఆయా గ్రామాల్లో గిరిజనులతో ఆయన సమావేశమై లగచర్ల ఘటనకు సంబంధించిన పరిణామాల పై ఆరా తీశారు. జిల్లా స్థాయి అధికారులపై దాడులకు పాల్పడం హేయమైన చర్య అన్నారు. రాజకీయ పార్టీలు తమ స్వలాభం కోసం అమాయక గిరిజనులను అక్రమ అరెస్టులతో ఇబ్బందులకు గురి చేయడం సరైంది కాదన్నారు. లగచర్ల పరిధిలో ఫార్మా కంపెనీ వస్తుందా, ఇండస్ట్రీయల్ కారిడార్ అనే దానిపై క్లారిటీ లేదన్నారు. ఆదివారం హైదరాబాద్‌లో తనను కొంత మంది కలిశారని దుద్యాల మండలంలో సేకరిస్తున్న 1350 ఎకరాల్లో ప్రభుత్వం ఏం ఏర్పాటు చేస్తుందో క్లారిటీ లేదన్నారు. ప్రభుత్వం ప్రజాభిష్టం మేరకే రైతుల భూములను సేకరించాలన్నారు. కమిషన్ రాజకీయాల కోసం పని చేయదని, ప్రజల తరపున పని చేస్తుందని పేర్కొన్నారు. గతంలో స్వలాభం కోసం రాజకీయ పార్టీలు లబ్ధి పొందేందుకు యాద్గీర్ గుట్ట లాంటి ప్రాంతాల్లో భూములను బలవంతంగా సేకరించి రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేయడం జరిగిందన్నారు. తిరిగి అలాంటి పరిస్థితులను తీసుకురావద్దన్నారు. పేద రైతుల నుంచి భూములను బలవంతంగా సేకరించడం సరైంది కాదని, ఈ ప్రాంతంలో ఉన్న పరిస్థితులను ముందే గమనించిన జిల్లా కలెక్టర్, అధికారులు భద్రత లేకుండా, నోటీసులు ఇవ్వకుండా అక్కడికి చేరుకోవడం సరైంది కాదన్నారు. ఎవరో బయటి వ్యక్తులు వచ్చి జిల్లా స్థాయి అధికారులపై దాడి సంఘటనలో గిరిజనులను పావులుగా వాడుకొని ముందుకు తోసి తప్పించుకున్నారన్నారు. రాజకీయ స్వలాభం కోసం ఎత్తుకుపై ఎత్తులు వేస్తూ గిరిజన ప్రజలను అక్రమ అరెస్టులతో భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. అరెస్టయిన గిరిజనులను వదిలిపెట్టి వారు స్వేచ్ఛగా జీవించేలా అవకాశం కల్పించాలని సూచించారు. వారం, రోజుల్లో లగచర్ల ఘటనపై డీజీపీ, సీఎస్ పూర్తి స్థాయి నివేదికను ఇవ్వాలన్నారు. అక్రమ అరెస్టులను ఆపి అరెస్టయిన వారిని విడుదల చేయాలని వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణరెడ్డికి సూచించారు. రోటిబండ తండాకు చెందిన పూజ, మంజుల, సక్రిబాయి, లగచర్లకు చెందిన అఖిల, లక్ష్మమ్మలు ఎస్టీ కమిషన్ సభ్యుడు జాట్రో తు హుసేన్‌తో మాట్లాడుతూ లగచర్ల ఘటనలో పోలీసులు అర్ధరాత్రి వచ్చి ఇళ్లలో నుంచి తమ భర్తలు, కుమారులను అరెస్టు చేశారని వాపోయారు. ప్రాణం పోయి న కానీ ఫార్మాకు భూములు ఇవ్వమని తెలిపారు. పోలీసులు అరెస్టు చేసి ఎక్కడికి తరలించారో ఇప్పటి వరకు తమకు తెలియదని ఆవేదన వ్యక్తం చేశారు. లగచర్ల ఘటనతో సంబంధం లేని తమ వారిని వెంటనే పోలీసులు విడుదల చేయాలని కోరారు.

**ఎస్టీ కమిషన్ సభ్యుడి పర్యటనతో భారీ పోలీసు బందోబస్తు**
జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాట్రోతు హుస్సేన్ నాయక్ పర్యటన నేపథ్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఐజీ సత్యనారాయణ, జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, డీఎస్పీల ఆధ్వర్యంలో సీఐలు, ఎస్సైలు పోలీసు సిబ్బందితో తుంకిమెట్ల, బాపల్లితండా, లగచర్ల గేటు, బోడబండ తండా, లగచర్లలో పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు.




జాతీయ ఎస్టీ కమిషన్ పర్యటన నేపథ్యంలో
పోలీసు బందోబస్తును పర్యవేక్షిస్తున్న ఐజీ, జిల్లా ఎస్పీ

# కంపుకొడుతున్న తుమ్మ చెరువు




**మొదటిపేజీ తరువాయి...** ఆర్టీసీ కాలనీ, వినాయక్ నగర్ కాలనీ, ఎగువన ఉన్న సూర్యనగర్, మల్లిఖార్జుననగర్, రైల్వేస్టేషన్ కాలనీలు, మరోవైపు సాయిబాబా గుడి కాలనీలు, ఇంకోవైపు ఇందిరానగర్ తదితర కాలనీల భూగర్భజలాలకు తుమ్మచెరువు ప్రధాన ఆధారం. తుమ్మ చెరువు పైన తెలిపిన కాలనీల మధ్య ఉండటంతో అధికారులు ఎన్ని ఆదేశాలు జారీ చేస్తున్నా, ఎన్నిసార్లు శుభ్రం చేస్తున్నా కాలనీవాసులు తమ ఇళ్ల నుంచి వచ్చే వ్యర్థాలను, చెత్తను తీసుకువచ్చి తుమ్మ చెరువు అంచులలో పడేస్తున్నారు. స్థానిక ప్రజలు వేసే చెత్త చెరువు అంచులలో నుంచి నీటిలోకి చేరి నిల్వ ఉండటంతో దుర్గంధభరితంగా మారుతుంది. దీంతో అందులో దోమలు తిష్ట వేయడంతో సమీప కాలనీల్లో దోమల బెడద ఎక్కువై స్థానిక ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారు. ఒకవైపు నుంచి చెత్తాచెదారం వేయడం, మరోవైపు నుంచి మురుగునీరు తుమ్మ చెరువులోకి వదిలేయడంతో చెరువులో నీరు పూర్తిగా పచ్చగా మారింది.

**కలుషితమవుతున్న భూగర్భ జలాలు...:**
పది కాలనీల వరకు భూగర్భ జలాలు అందించే తుమ్మచెరువు మురుగునీటితో కలుషితం అవుతుండటంతో భూగర్భజలాలు క్రమేపి కలుషితమవుతున్నాయి. చెరువు సమీపంలో ఉన్న బోర్లలో ఇప్పటికే నీరు రంగు మారి వస్తున్నాయి. చెరువును కలుషితం బారి నుంచి కాపాడాలని పలువురు ప్రజలు కోరుతున్నారు. కాలనీలకు సమీపంలో తుమ్మచెరువు ఉండటంతో కట్టపై కొంతమంది తాగుబోతులు అడ్డాగా చేసుకుని అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారు.

**తుమ్మ చెరువులో చిత్తవేసే వారికి జరిమాన విధించాలి :**
కట్టపై ఉన్న తుమ్మ చెరువులో చెత్త వేయవద్దని చెత్త వేస్తే రూ.500 జరిమానా విధిస్తామని పురపాలక సంఘం అధికారులు హెచ్చరిక బోర్డులు గతంలో ఏర్పాటు చేసినా వాటిని ఎవరూ పట్టించుకోవడం లేదు. అధికారులు బాధ్యత లేకుండా చెత్త వేస్తున్న వారిపై కొరఢా ఝుళిపించాల్సిన అవసర ఎంతైనా ఉండటంతో పాటు చెరువులోకి మురుగునీరు రాకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఎవరూ చెత్త వేయకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని,



చెత్తవేసే వారిపై జరిమానాలు విధించాలని స్థానికులు సూచిస్తున్నారు. చెరువు కట్టపై కాసేపు ప్రజలు ఉల్లాసంగా గడిపేందుకు కట్టకు ఇరువైపులా ఫ్లాట్ ఫారాలు నిర్మించి కూర్చునే విధంగా బల్లలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. కట్టమైసమ్మ గుడి నుంచి కట్ట చివరి వరకు అభివృద్ధి చేస్తే అందరికీ ఎంతో ఉపయోగపడుతుందని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



# రైతులకు మద్దతు ధర ఇచ్చేందుకే ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

## – కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (నవంబర్ 18): రైతులకు మద్దతు ధర ఇచ్చేందుకే ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతున్నట్లు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. రైతులు తాము పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని ఆయన కోరారు. కడ్తాల్ సింగిల్‌విండో కార్యాలయ ఆవరణలో ఆమనగల్లు సింగిల్‌విండో ఆధ్వర్యంలో సోమవారం వరిధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్త, కడ్తాల్ తాజా మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి, ఆమనగల్లు వ్యవసాయ సబ్ డివిజనల్ అధికారిణి, కాంగ్రెస్ నాయకులతో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తాము పండించిన పంట ఉత్పత్తులను దళారులకు విక్రయించి మోసపోకుండ ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. వరి ధాన్యం క్వింటాలుకు మద్దతు ధర 2330 రూపాయలు కాగా రెండో రకానికి 2300 రూపాయలు ప్రభుత్వం నిర్ణయించిందని ఎమ్మెల్యే వివరించారు. సన్న రకం వరిధాన్యం క్వింటాలుకు రైతులకు ప్రోత్సాహకంగా 500 రూపాయల బోనస్ ఇవ్వనుందని, ఇప్పటికే రైతుల ఖాతాల్లో బోనస్ జమ అవుతుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేశారు. రైతులకు మద్దతు ధర కల్పనకే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిందని రైతులు దర్జాగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వెళ్లి అమ్ముకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఓ ఆదిలక్ష్మి, సింగిల్ విండో పాలకవర్గ సభ్యులతో పాటు నాయకులు శ్రీనివాస్‌గౌడ్, యాట నర్సింహ్మాముదిరాజ్, చంద్రయ్య, గూడూరు భాస్కర్‌రెడ్డి, లక్పతి నాయక్, సుమన్ నాయక్, బిక్షపతి, శంకర్, సత్యం, మల్లేష్ గౌడ్, రామచంద్రయ్య, రామచందర్, రాములు, చేగూరి రాములు, క్యామ రాజేష్, మహేష్, సి.ఈ .ఓ దేవేందర్, ఏవో రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంటినేంటల్ హెల్త్ పౌండేషన్ ఆర్థిక సాయం..



మణికొండ, మేజర్ న్యూస్ (నవంబర్ 18)ః మనికొండ మున్సిపల్‌లోని రెడ్డి పౌండేషన్ చేసే సేవా కార్యక్రమాలను గుర్తించి జూబ్లిహిల్స్ లోగల కాంటినెంటల్ హెల్త్ పౌండేషన్ వారు కాంటి నెంటల్ ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ గురు ఎన్ రెడ్డి 5లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని విరాళం గా ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద విద్యార్థుల చదువులకు, డిజిటల్ ఎక్విప్ మెంట్స్‌తో పాటు పాటు ట్రైనింగ్ రక రకాల ఆక్టివిటిస్‌కి ఉపయోగించాలని అన్నారు. వీటిని అందజేసిన కుటుంబాలకు హస్పిటల్ గోల్డ్ హెల్త్ కార్డు ద్వారా డిస్కౌంట్ రూపంలో తక్కువ ఖర్చుతో చికిత్స అయ్యేల చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి పౌండేషన్ అధ్యక్షులు కూచికుల్ల నరేందర్‌రెడ్డి, ప్రదాన కార్యదర్శి కె. శ్రీకాంత్‌రెడ్డి, శ్రీపతిరెడ్డి, రామ సుబ్బారెడ్డి, శరత్‌రెడ్డి, బాల్‌రెడ్డి, సుభాష్‌చంద్రారెడ్డి, కృపాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అందరిలో భక్తి భావం వికసించాలి : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (నవంబరు 18): ప్రజలందరిలో భక్తి భావం వికసించాలని, ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత పెరుగుతుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం పట్టణంలోని శివమారుతి గీతా అయ్యప్ప మందిరం రాజగోపుర నిర్మాణ పనుల పూజా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రాజగోపుర నిర్మాణానికి తనవంతు సహాయంగా ఒక లక్ష పదకొండు వేల రూపాయలను విరాళంగా అందించారు. పురాతన ఆలయాల అభివృద్ధికి ఆధ్యాత్మికవేత్తలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఆలయ రాజగోపుర నిర్మాణానికి శ్రీకారం చుట్టిన నిర్వాహకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా ఫరూఖ్‌నగర్ మండలం కిషన్‌నగర్ గ్రామ పరిధిలో గల కాశీ వేద పాఠశాలలో జగద్గురు



చంద్రశేఖర్ శివచార్య స్వామిని కలిసి ఎమ్మెల్యే ఆశీర్వచనం తీసుకున్నారు. ఈ సందర్భంగా కాశీ విశ్వనాథ దేవాలయంలో ఏడాది పాటు ప్రతి సోమవారం అర్చన కార్యక్రమం కోసం ఒక లక్షా 25 వేల రూపాయలను కాశీ జగద్గురువుకు ఎమ్మెల్యే అందించారు. ఈ కార్యక్రమంలో శివమారుతి ఆలయ అభివృద్ధి కమిటి అధ్యక్షులు లష్కర్ ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి రేటికల్ నందీశ్వర్, ఆలయ అర్చకులు రవిశర్మ, సంతోష్, మున్సిపల్ చైర్మన్ నరేందర్, మాజీ చైర్మన్ విశ్వం, మాజీ ఎంపీపీ ప్రకాశ్ గౌడ్, వీరేశం, తదితరులు పాల్గొన్నారు.

# వేగ నియంత్రణకు భారీగేట్స్ ఎంతో మేలు

## ★తాజా మాజీ సర్పంచ్ యాలాల శ్రీనివాస్




కందుకూరు, మేజర్ న్యూస్ (నవంబర్ 18) రోడ్డుపై వేగ నియంత్రణకై భారీ గేట్స్ ఎంతో ఉపయోగపడతాయని తాజా మాజీ సర్పంచ్ యాలాల శ్రీనివాస్ అన్నారు. మండలంలోని బాచుపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామంలో లిమ్స్ హాస్పిటల్ వారి సహకారంతో స్పీడ్ లిమిట్ బర్కెడ్స్ ని ఏర్పాటు చేశారు. గ్రామములో ఇదివరకు వాహనముల వేగముతో ప్రమాదాలు చోటు చేసుకున్నాయని వాటి నియంత్రణ కోసమే ప్రభుత్వ పాఠశాల ముందు శ్రీ వీరాంజనేయ స్వామి గుడి ముందు ఏర్పాటు జరిగిందని తెలిపారు. లిమ్స్ హాస్పిటల్ యాజమాన్యం కి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు, కొంతం బాల్ రెడ్డి, టి. ఆరోగ్య రెడ్డి, మల్ల గల్ల విజయ్, కపాటి అంజిరెడ్డి, ఎర్ర ప్రభు,కుమ్మరి అంజయ్య, పి. కుమార్,శంకరయ్య, రాంచెంద్రయ్య,తదితరులు పాల్గొన్నారు.

# నాగార్జున మాంటిసోరి ఐఐటి ఒలంపియాడ్ స్కూల్‌లో వార్షిక క్రీడోత్సవాలు ప్రారంభం




బాలాపూర్ మేజర్ న్యూస్( నవంబర్ 18): మీర్పేట్‌లోని నాగార్జున మాంటిస్సోరి ఐఐటి ఒలంపియాడ్ పాఠశాలలో వార్షిక క్రీడోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభించారు. స్టార్ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో ఇటీవల గచ్చిబౌలి స్టేడియం లో నిర్వహించిన ప్రో కబడ్డీ జూనియర్ రాష్ట్రస్థాయి పోటీలలో ఫైనల్స్ లో విజయం సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన నాగార్జున పాఠశాల జట్టు క్రీడాకారులను విద్యాసంస్థల చైర్మన్ గుమ్మకొండ విఠల్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా విటల్ రెడ్డి మాట్లాడుతూ... తమ పాఠశాలలో విశాలమైన ఆట స్థలాలు ఏర్పాటు చేసి అన్ని రకాల క్రీడల కోసం ప్రత్యేక కోచ్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జాతీయస్థాయి ప్రో కబడ్డీ పోటీలకు ఎంపికైన తమ పాఠశాల జట్టు మరింత ప్రతిభ కనబరిచి విజయం సాధించాలని ఆయన ఆకాంక్షించారు. మీర్పేట్ నాగార్జున మాంటిసోరి ఐఐటి ఓలిపియాడ్ పాఠశాలలో వార్షిక క్రీడోత్సవాల సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన మార్చ్ ఫాస్ట్ మరియు ఇతర క్రీడా అంశాలు విశేషంగా ఆకట్టుకున్నాయినీ అన్నారు. ఈ కార్యక్రమంలో నాగార్జున విద్యాసంస్థల వైస్ చైర్పర్సన్ రజిని విఠల్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ డి.మహేష్, ఇన్చార్జీలు దుర్గ, సంధ్య, ప్రశాంతి, రాధిక, పీ ఈ టీలు అశ్విని, లక్ష్మణ్, తదితరులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.




# అంగన్‌వాడి విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ




బాలాపూర్ మేజర్ న్యూస్(నవంబర్ 18): దాదాపు 2000 మంది పిల్లలకు స్టీల్ ప్లేట్లు పంపిణీ చేశారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ మండల కేంద్రంలోని పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలలో మధ్యాహ్న భోజన పథకం కోసం చల్లా లింగారెడ్డి హై స్కూల్లో దళిత సంక్షేమ సమితి అధ్యక్షులు బైగల్ల ఓం ప్రకాష్ ఆధ్వర్యంలో స్టీల్ ప్లేట్లు, గ్లాసులు, కటోర స్పూను సెట్లను విద్యార్థులకు ఉచిత పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సుమారు రెండువేల మంది విద్యార్థులకు దాతలు అప్పికట్ల భరత్ భూషణ్ చారిటబుల్ ఫౌండేషన్ గ్రేస్ ఫౌండేషన్ ప్రకాష్ బిందు సొసైటీ పల్లెల వీరస్వామి మీర్పేట్ దళిత సంఘం నాయకులు సహాయ సహకారాలతో నిర్వహించడం జరిగిందినీ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ గజ్జల రామచంద్ర బైగళ్ల బాలమణి బిక్షపతి చారి పోరెడ్డి భాస్కర్ రెడ్డి మౌనిక శ్రీశైలం చల్లా కవిత బాల్రెడ్డి బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, బై గల ఓం ప్రకాష్, వరుణ్ రెడ్డి, బాలాపూర్ మండల ఎంఈఓ కృష్ణ జిల్లెలగూడ హై స్కూల్ ఉపాధ్యాయులు నాయకులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు దేశ భవిష్యత్తుకు పునాదులు : మాజీ సర్పంచ్ ఎండీ జహంగీర్



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 18)ః విద్యార్థులు దేశ భవిష్యత్తుకు పునాదులని ఊరెళ్ల గ్రామ మాజీ సర్పంచ్ ఎండీ జహంగీర్ అన్నారు. మండల పరిధిలోని ఊరెళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా మాజీ సర్పంచ్ ఎండీ జహంగీర్ మాట్లాడుతూ.... ప్రతి విద్యార్థిలో ప్రతిభ దాగి ఉంటుందని, ఆ ప్రతిభను వెలికితీసే బాధ్యత ఉపాధ్యాయులదేనన్నారు. విద్యార్థుల ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడుతాయన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ ఇలియాస్ మాట్లాడుతూ.... ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, ప్రపంచంలోని అన్ని వృత్తులను తయారు చేసే ఉన్నతమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని తెలిపారు. విద్యార్థులు ఇప్పటి నుంచే లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలన్నారు. స్వయంపాలన దినోత్సవం సందర్భంగా విద్యాశాఖ మంత్రిగా అయేషా సిద్ధిక, కలెక్టర్‌గా మహమ్మద్ సిరాజ్‌హుస్సేన్, జిల్లా విద్యాశాఖ అధికారికంగా మహమ్మద్ సమీర్, ఉపవిద్యాధికారిగా అయేషాఫాతిమా, మండల పరిషత్ అధికారిగా సోఫియా, మండల విద్యాధికారిగా అర్భాన్, ప్రధానోపాధ్యాయులుగా చరణ్‌తేజలు వ్యవహరించారు. ఈకార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మెన్ బాలమణి ఉన్నారు.



# వరి కొయ్యలను కాల్చొద్దు...



- భూమిలోని పోషకాలపై తీవ్రప్రభావం
- పంట దిగుబడి తగ్గే చాన్స్
- కుల్కచర్ల మండల వ్యవసాయ శాఖ అధికారి వీరాస్వామి

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (నవంబర్ 18)ః వరి కొయ్యలను కాలిస్తే పర్యావరణానికి తీవ్ర ముప్పు వాటిల్లుతుందని కుల్కచర్ల మండల వ్యవసాయ అధికారి వీరాస్వామి అన్నారు. సోమవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ... వరి కోయ్యలను కాలిస్తే కలిగే ముప్పు వలన పరిణామాల గురించి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. వ్యవసాయంలో ప్రస్తుత కూలీలు కొరత ఉండడంతో రైతులు యంత్రాలను ఆశ్రయిస్తున్నారని, వరి కోతలకు హార్వెస్టర్లను వినియోగిస్తుం డడంతో గడ్డి వినియోగం తగ్గిపోతుందని పశుసంపద ఉన్నవారు గడ్డిని సేకరిస్తుండగా మిగతావారు అలాగే పొలంలో వదిలేస్తున్నారని, తదుపరి పంటకు పొలాన్ని సిద్ధం చేసే క్రమంలో వరి కొయ్యలతో పాటు గడ్డిని దహనం చేస్తున్నారన్నారు. రైతుల అవగాహన లోపంతో చేస్తున్న ఈ చర్యతో భూమిలోని అవశేషాలు, ఖనిజలవణాలు నశిస్తాయని భూసారానికి ముప్పు పొంచి ఉందని అన్నారు. కాల్చడం వల్ల కలిగే నష్టాలువరి కొయ్యలను కాల్చడం వల్ల వాతావరణ కాలుష్యం పెరుగుతుంది. విపరీతమైన వేడితో భూమి సారాన్ని కోల్పోతుంది. ముఖ్యంగా నత్రజని, ఫాస్పరస్ లాంటి పోషక పదార్థాల శాతం, దిగుబడి తగ్గిపోతుందని, భూమికి పీచు పదార్థంగా ఉపయోగపడే అవశేషాలు కాలిపోతాయి. పంటలకు అవసరమైన ఖనిజ లవణాలు దెబ్బతింటాయని, మేలు చేసే సూక్ష్మజీవులు చనిపోయి పొలాల్లో తిరిగే పాములు ముంగిసలు, ఉడుములు, తొండలు ఇలా అనేక రకాల జీవరాసులు చనిపోయే ప్రమాదం ఉందని దీంతో ప్రకృతి సమతుల్యత దెబ్బతిని పంట దిగుబడులు తగ్గిపోతాయని అన్నారు. ఆలస్యంగా కోతకు వచ్చే పంటలు కల్లాల దగ్గరే ఉంటే ధాన్యం కాలిపోయే ప్రమాదం ఉందిని అన్నారు. వరి కొయ్యలు నేలలో కలియ దున్నటం వల్ల సేంద్రీయ కర్బన శాతం పెరిగి దిగుబడులు 5 నుండి 10 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని, దుక్కి దున్నే సమయంలో సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ చల్లితే అవశేషాలు రెండు వారాల్లో మురిగి పోషకాలుగా అందుబాటులోకి వస్తాయని ఫలితంగా డీఏపీ వాడకం సగం వరకు తగ్గుతుందని, కలియ దున్నితే ఎకరాకు దాదాపుగా టన్ను ఎరువు తయారవుతుందన్నారు. మొక్కలకు 2 శాతం నత్రజని, 4 శాతం ఫాస్ఫరస్ అదనంగా అందుతుందని, వీటితోపాటు జింకు, మాంగనీస్, ఇనుము మరియు క్యాల్షియం లాంటి సూక్ష్మధాతువులు అంది పంటకు మేలు చేకూరుతుందని ,నేలలో కరగని మూలకాలను అనుకూలంగా మార్చుతుందని, నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుందని అన్నారు. కొయ్యకాళ్లను భూమిలో కలియదున్నితే గడ్డి ద్వారా పోషకాలు తిరిగి నేలకు చేరుతాయని, పొలం దున్నే 10 రోజులు ముందు గడ్డిని పొలంలో పరిచి నీరు అందించాలి, తర్వాత ఎకరాకు 50 కిలోల సూపర్ ఫాస్ఫేట్ చల్లాలి. దీంతో భూమి దెబ్బతినడం నుంచి తప్పించడం కాకుండా భూమిలో సేంద్రీయ పదార్థాల స్థాయిని పెంచవచ్చని తెలిపారు.

## విధి నిర్వహణలో నిలిచిన ఆదర్శం

- శివకుమార్‌కు కలెక్టరేట్ నివాళి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 18)ః మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో ఔట్ సోర్సింగ్ అటెండర్‌గా విధులు నిర్వర్తిస్తున్న శివకుమార్ (38) శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో దురదృష్టవశాత్తూ ప్రాణాలు కోల్పోయారు. ఈ విషాదం కలెక్టరేట్ సిబ్బందిలో తీవ్ర దిగ్భ్రాంధాన్ని కలిగించింది.సోమవారం కలెక్టరేట్ ప్రజావాణి సమావేశపు మందిరంలో ఏర్పాటు చేసిన సంతాప సభలో జిల్లా రెవెన్యూ అధికారి (డిఆర్ఓ) హరిప్రియ, అకౌంట్స్ అధికారి రాంమోహన్ పాల్గొని శివకుమార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా డిఆర్ఓ హరిప్రియ మాట్లాడుతూ, శివకుమార్ గారు తన బాధ్యతలను ఎంతో క్రమశిక్షణతో, నిబద్ధతతో నిర్వర్తించేవారు. అతని మరణం కలెక్టరేట్ కుటుంబానికి తీరని లోటు. అతని ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాం, అని అన్నారు.శివకుమార్ కుటుంబ సభ్యుల పట్ల తీరని దుఖాన్ని వ్యక్తం చేస్తూ, వారి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. అతని సేవలు ఎప్పటికీ మాకు ఆదర్శంగా నిలుస్తాయి, అని కలెక్టరేట్ సిబ్బంది పేర్కొన్నారు.కలెక్టరేట్ లోని వివిధ జిల్లా శాఖల సిబ్బంది మొత్తం ఈ కార్యక్రమంలో పాల్గొని, శివకుమార్ ఆత్మకు శాంతి కోసం ప్రార్థించారు.



## అక్రమ అరెస్టులతో పోరాటాన్ని ఆపలేరు

- లగచర్ల రైతులకు అండగా ఉంటాం
- గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు రాథోడ్ శ్రీనివాస్ నాయక్



పోలీస్ స్టేషన్‌లో మాట్లాడుతున్న రాథోడ్ శ్రీనివాస్ నాయక్

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (నవంబర్ 18)ః అక్రమ అరెస్టులతో పోరాటాన్ని ఆపలేరని గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు రాథోడ్ శ్రీనివాస్ నాయక్ పేర్కొన్నారు. సోమవారం కొడంగల్ నియోజకవర్గం లోని లగచర్ల ఘటనపై రైతులతో మాట్లాడేందుకు వెళ్తున్న గిరిజన విద్యార్థి సంఘం నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ... ఘటనపై గిరిజనులతో మాట్లాడటానికి వెళుతున్న నాయకులను అడ్డుకోవడం సరైనది కాదన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎవరితోనైనా మాట్లాడవచ్చని కనీసం మాట్లాడే స్వేచ్ఛ కూడా లేకుండా కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన పేరుతో రాష్ట్రంలో రాక్షస పాలన చేస్తున్నారని ప్రజా ఉద్యమ నాయకులను ఎక్కడికి అక్కడ గృహనిర్బంధం చేస్తే ప్రశ్నించే నాయకులు ఎవరు ప్రజలకు అండగా ఉండవలసిన ప్రజాప్రతి నిధులే వాళ్ల పాలిట శాపంగా మారారన్నారు. కొడంగల్‌లో రేవంత్ రెడ్డికి ఓటు వేసిన తప్పుకు గిరిజనులకు మంచి బుద్ధి చెబుతున్నారని అన్నారు. వెంటనే గిరిజనులపైన అక్రమంగా పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలని గిరిజనుల భూమి జోలికి రావద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యద ర్శి రాజేందర్ రాథోడ్, కుల్కచర్ల మండలం అధ్యక్షులు ప్రకాష్ నాయక్, ప్రధా న కార్యదర్శి గణేష్ నాయక్, ప్రధాన కార్యదర్శి గణేష్ నాయక్, జిల్లా కార్యవర్గ సభ్యులు అంబర్ సింగ్ నాయక్, సేవ్య నాయక్, తదితరులు ఉన్నారు.

## జుంటుపల్లిలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం


వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం.

**యాలాల్ మేజర్ న్యూస్ (నవంబర్ 18)ః** మండలం పరిధిలోని జుంటుపల్లి గ్రామాలలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రం స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆదేశాలతో రైతు వేదికలో తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి,యాలాల పీఏసీఎస్ చేర్మెన్ సురేందర్ రెడ్డికాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సిరెడ్డి,మాజీ కోఆప్షన్ సంఘం జిల్లా అధ్యక్షులు అక్బర్ బాబా,డైరెక్టర్ తిమ్మాయిపల్లి రాజు,తో కలసి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రైతులు కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుక వచ్చి మద్దత్తు ధర పొందాలని అన్నారు. రైతులు వరి ధాన్యాన్ని 17 శాతం తేమతో కొనుగోలు కేంద్రాలకు తీసుక రావాలని, ఏ గ్రేడ్ రు 2320, బి గ్రేడ్ రకం రూ 2300 రూపాయలు అన్నారు,దళారీలకు విక్రయించి మోసాలకు గురికావద్దని తెలిపారు. రైతులకు కొనుగోలు కేంద్రం వద్ద ఇబ్బందులు కలుగనీయకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గత వారం రోజుల క్రితం సూర్య ధినపత్రికలో వచ్చిన కథనానికి స్పందించినట్లు తెలుస్తుంది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు విజయ్ కుమార్, రమేష్ గౌడ్, పృథ్వీరాజ్ గౌడ్, రామచందర్, ఆశప్ప, డిసిఎంఎస్ రంగారెడ్డి జిల్లా మేనేంజర్ వెంకట్ రెడ్డి, తాండూర్ ఇంచార్జ్ ఎల్లయ్య జుంటుపల్లి ఇంచార్జి వెంకటయ్య, సోషల్ మీడియా ఇంచార్జ్ ప్రవీణ్, శ్రీనివాస్, రాజు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా గ్రూప్-3 పరీక్షలు

- అదనపు కలెక్టర్ డి.విజయేందర్ రెడ్డి




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 18)ః గ్రూప్-3 పరీక్షల నిర్వహణలో భాగంగా బోడుప్పల్ సిద్దార్థ పబ్లిక్ స్కూల్, ఉప్పల్ ఒమేగా మహిళా డిగ్రీ కళాశాల కేంద్రాలను అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి తనిఖీ చేశారు. తనిఖీల్లో అన్ని ఏర్పాట్లు సక్రమంగా ఉన్నట్లు గుర్తించారు. పరీక్షలు ప్రశాంతంగా, నిబంధనలకు అనుగుణంగా జరిగినట్లు తెలిపారు. అదనంగా, పరీక్షా నిర్వహణలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ నెల 17,18న జరిగిన గ్రూప్-3 పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి వెల్లడించారు.

## నూతన అంగన్‌వాడీ కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం




కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 18): కొడంగల్ మున్సిపల్ పరిధిలోని గాంధీనగర్‌లో అంగన్‌వాడీ కేంద్రం-2ను కాంగ్రెస్ నాయకులు సోమవారం సందర్శించారు. చిన్నారుల సౌకర్యార్థం నూతన అంగన్‌వాడీ భవన నిర్మాణం కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రసిడెంట్ దాము, అరబ్ రమేశ్, సాయి, కృష్ణ తదితరులు ఉన్నారు.

## తాండూరులో ప్రశాంతంగా జరిగిన గ్రూప్ -3 పరీక్షలు

- పరీక్ష కేంద్రాలవద్ద గట్టి నిఘా
- కేంద్రాలను ఎప్పటికప్పుడు సందర్శించిన అధికారులు
- టెన్షన్ నుండి హ్యాపీలోకి అభ్యర్థులు

తాండూరు మేజర్ న్యూస్ (నవంబర్ 18)ః తాండూరు పట్టణంలో సోమవారం నాడు జరిగిన గ్రూప్.. 3పరీక్ష లు ప్రశాంతంగా ముగిసాయి మొదటి రోజు అంటే ఆదివారం నాడు ఉదయం, మధ్యాహ్నం రెండు పేపర్ల చొప్పున పరీక్ష లు జరుగగా సోమవారం నాడు మరో పేపర్ పరీక్ష జరిగింది మొదటి రోజు పరీక్ష లు రాయడానికి కొద్దీ మేరకు అభ్యర్థులు టెన్షన్ కు గురైన ఆఖరి పరీక్ష రోజు టెన్షన్ లేకున్నా సరిగా రాయలేకపోహినట్లు కొందరు పేర్కొన్నారు. తాండూరులో ఏర్పాటు చేసిన 11పరీక్ష కేంద్రాలలో 3215మంది పరీక్ష లు రాయవలసి ఉండగా 1413 మంది రాశారు. మొత్తం మీద 1803ఆప్సెంట్ అయ్యారు కేవలం 44శా తం మంది అభ్యర్థులు పరీక్ష లు రాశారు తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, డి ఎస్ పి బాల కృష్ణ రెడ్డి తో పాటు టౌన్ సీఐ సంతోష్ కుమార్ ఎప్పటికప్పుడు పరీక్ష కేంద్రాలను సందర్శించారు. ఎలాంటి లోటు పాట్లు జరుగకుండా సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ అన్నీ చర్యలు తీసుకున్నారు. మొత్తం మీద రెండు రోజుల పాటు టెన్షన్‌లో ఉండి పరీక్షలు రాసిన అభ్యర్థులు ఇప్పుడు హ్యాపీగా ఉంటూ పరీక్షలు ఎలా రాశాము అని లెక్కల్లో పడ్డారు.




పసి పాపతో పరీక్ష రాసిన మహిళ అభ్యర్థిని

సూర్య
www.suryaa.com
మంగళవారం
19 నవంబర్ 2024

# మహేశ్వరం ఎస్టీ వారికే మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వాలి

▶▶ కెవెల్ఆర్ ఏకపక్ష నిర్ణయంతో కాంగ్రెస్ పార్టీకి తీవ్ర నష్టం మాజీ సర్పంచులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కృష్ణా నాయక్, పాండు నాయక్, విఠల్ నాయక్ ▶▶ త్వరలో సిఎం ,టి పిసిసిలను కలుస్తాం ▶▶ మహేశ్వరం మండలంలో నాయకలు లేరా ▶▶ మహేశ్వరానికి అందనిద్రాక్షాగానే మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ▶▶ ఏ పార్టీ అధికారంలో ఉన్న మహేశ్వరానికి అన్యాయమే



మహేశ్వరం, మేజర్ న్యూస్ (నవంబరు 18): మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని మహేశ్వరం మండలం లోని ఎస్టీ నాయకులకే ఇవ్వాలని మహేశ్వరం మండలం సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచులు కృష్ణా నాయక్, పాండు నాయక్, విఠల్ నాయక్ లు అన్నారు. సోమవారం మన్ సాన్ పల్లి చౌరస్తాలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత 8, 9 నెలల నుండి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని మహేశ్వరం మండల వాసులకు ఇస్తామని చెప్పి తీరా చూస్తే కందుకూరుకు కేటాయించడం మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ నాయకులకు తీరని అన్యాయం వాటిల్లిందని వారు ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పార్టీ నిర్మాణంలో కష్టపడి పార్టీ బలోపేతానికి కృషి చేసినట్లు వారు వివరించారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న మహేశ్వరం ఎస్టీ నాయకులకు అన్యాయం జరుగుతే మహేశ్వరం మండలంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏ ఒక్కరు మాట్లాడకపోవడం విడ్డూరంగా ఉందని వారు తెలిపారు. మహేశ్వరం మండలంలో కాంగ్రెస్ పార్టీకి మా గిరిజనుల సహకారం అవసరం లేదా అని వారు ప్రశ్నించారు. ఏది ఏమైనా ఈసారి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని మహేశ్వరం మండలానికి కేటాయించాలని వారు పట్టుపట్టారు. గతంలో ఎన్నో మార్లు కందుకూరు మండలానికి చైర్మన్ పదవి ఇవ్వడం జరిగిందని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి మహేశ్వరం మండలానికి చైర్మన్ పదవిని ఇస్తానని చెప్పి మాట తప్పాడని, ఈ కక్ష సాధింపు ధోరణిని విడనాడాలని వారు తెలిపారు. కె ఎల్ ఆర్ ఏకపక్ష నిర్ణయంతో కాంగ్రెస్ పార్టీకి తీవ్ర నష్టం కలుగుతుందని వారు అన్నారు. మహేశ్వరం కాంగ్రెస్ పార్టీలో పదవుల పంపకంపై నిర్ణయాలు తీసుకుంటే మా గిరిజన సంఘం నాయకుల అభిప్రాయాలను తీసుకోవాల్సింది పోయి ఏకపక్షంగా వ్యవహరించడం ఎంతవరకు సమంజసం అని వారు అన్నారు. మహేశ్వరం మండలానికి చెందిన ఎస్టీ నాయకునికి మార్కెట్ పదవి చైర్మన్ ఇవ్వాలని లేకపోతే మహేశ్వరం కాంగ్రెస్ పార్టీకి గడ్డు పరిస్థితే అని వారు హెచ్చరించారు. 2015 సంవత్సరం నుండి మార్కెట్ కమిటి చైర్మన్ పదవి మూడు సార్లు కందుకూరు మండలానికే అందించారు. ఇప్పుడు ఎస్టీకి రిజర్వేషన్ కేటాయించి కందుకూరు మండలాకే ఇవ్వడం సరైనదికాదని అన్నారు. ఏ పార్టీ అధికారంలో ఉన్న మహేవ్వరం మండలానికి అన్యాయ జరుగుతుందని అన్నారు. మహేవ్వరం మండలంలో సరైనా నాయకులు లేరా అని ఓట్లు వేయడానికి మాత్రమే పనికివస్తారని అన్నారు. వచ్చే స్థానిక,మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నుండి ఎవరు నిలబడిన కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి నిలబడితే ఆయనను చిత్తుగా ఓడించేందుకు కంకణం కట్టుకుంటామని వారు హెచ్చరించారు. మహేశ్వరం మండలంలోని గిరిజన నాయకులను ఓటు బ్యాంకుగానే వాడుకుంటున్నారు కానీ మమ్ములను అధికారంలో భాగస్వాములు చెయ్యర అని వారు ప్రశ్నించారు. మహేశ్వరం మార్కెట్ చైర్మన్ పదవిని మహేశ్వరం మండల వాసులకు ఇవ్వాలని లేకపోతే సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ ను త్వరలో కలిసి మహేశ్వరంలో జరుగుతున్న పరిణామాలను వారికి తెలియజేసి మా కార్యాచరణను ప్రకటిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు భాస్కర్ నాయక్, బిచ్చా నాయక్ పాల్గొన్నారు.

## తెలంగాణ ఫ్లాట్ ఫారం అధ్యక్షుడిగా సయ్యద్ అబ్దుల్ రౌఫ్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్ 18):రంగా రెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంజల్ పల్లి మున్సిపాలిటి కి చెందిన సయ్యద్ అబ్దుల్ రౌఫ్,నుఅల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ విభాగంజాతీయ అధ్యక్షుడు ప్రవీణ్ చక్రవర్తి,అల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెసతెలంగాణ గిగ్ ప్లాట్ ఫారం అధ్యక్షుడుగా సయ్యద్ అబ్దుల్ రౌఫ్,ను నియమించారు.సోమవారం గాంధీభవన్ లొ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, సయ్యద్ అబ్దుల్ రౌఫ్,నుఅల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ తెలంగాణ గిగ్ ప్లాట్ ఫారం అధ్యక్షుడుగానియామక పత్రం ఆయనకు అందజేశారు.ఈ సందర్భంగా సయ్యద్ అబ్దుల్ రౌఫ్ మాట్లాడుతూ.తెలంగాణలొ ఫుడ్ డెలివరీ, క్యాబ్ డ్రైవింగ్, ఆన్ లైన్ షాపింగ్ సరుకుల డెలివరీ, తదితర పనులు చేసే వారికీ, ఉద్యోగ భద్రత, ఆరోగ్య భీమా, కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకోని వెళ్లి వారి సమస్యలు పరిష్కరిస్తానన్నారు. తనకు ఈ పదవి ఇచ్చి నందుకు, రాహుల్ గాంధీ, ప్రవీణ్ చక్రవర్తి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్,తెలంగాణ గిగ్ ప్లాట్ ఫారం యూనియన్ అధ్యక్షుడు షైక్ సలాఉద్దీన్, లకు అయన కృతజ్ఞతలు తెలిపారు.

## మహిళా శక్తి కార్యక్రమం విజయవంతం

### ఇందిరా శక్తి మహిళా వారోత్సవాలు



కేశంపేట్, మేజర్ న్యూస్ (నవంబర్ 18): మండల మహిళా సమైక్యల ప్రత్యేక సమావేశం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. సంఘాల లో కొత్త సభ్యులను చేర్పించడం మహిళా శక్తి కార్యక్రమం నిర్వహణ, రుణ బీమా, ప్రమాద బీమా, పథకాల నిర్వహణ అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలు యూనిఫాం ల తయారీ డ్వాక్రా బజార్ ఏర్పాటు బ్యాంకు లింకేజీ కార్యక్రమం వడ్డీ లేని రుణాలు చిన్న పరిశ్రమ ల ఏర్పాటు వంటి వాటిపై చర్చించి తీర్మానాలు చేయాలని పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ సూచనల మేరకు సోమవారం కేశంపేట మండలం ఇందిరా మహిళ శక్తి వారోత్సవాల్లో భాగంగా సమైక్య కార్యాలయంలో ప్రత్యేక ఈసీ సమావేశం ఏర్పాటు చేయడమైనది. పై అంశాలు చర్చించారు. సమావేశంలో పాల్గొన్నవారు సమైక్య అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి కార్యదర్శి సుగుణమ్మ, కోశాధికారి గీత, డిఆర్డిఏ మండల, ఏపిఎం భగవంతు, ఆడిటర్ యాదగిరి, సీసీలు రామచంద్రయ్య నరసింహా, తిరుపతమ్మ, మరియు భూతల్లి మహిళ రైతు ఉత్పత్తిదారులు, కంపెనీ లిమిటెడ్ సీఈఓ లక్ష్మణ్ అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# లగచర్ల గిరిజనుల పక్షానా నిలువడమే నేరమా

### లగచర్లను సందర్శించిన జాతీయ ఎస్టీ కమీషనర్‌ను కలువనీయకుండ తమను ముందస్తు అరెస్ట్ చేయడం ఎంతవరకు సమంజసం : కడ్తాల్ తాజా మాజీ జడ్పిటిసి దశరథ్‌నాయక్ ఆవేదన

కడ్తాల్, మేజర్‌న్యూస్ (నవంబర్ 18): లగచర్ల ఫార్మా భూసేకరణలో గిరిజనులకు జరుగుతున్న అన్యాయాన్ని పరిశీలించేందుకు సోమవారం లగచర్లను సందర్శించనున్న జాతీయ ఎస్టీ కమీషనర్ జాలోతు హుస్సేన్‌ను కలువనీయకుండ తమను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేయడం ఎంతవరకు సమంజసమని కడ్తాల్ తాజా మాజీ జడ్పిటిసి జర్పుల దశరథ్‌నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. లగచర్ల అమాయక గిరిజనుల సమస్యలు తెలుసుకొని వారి పక్షానా నిలువడం కూడ కాంగ్రెస్ ప్రభుత్వం నేరంగా పరిగణించి గిరిజన సంఘాల నాయకులను ఎక్కడికక్కడ ముందస్తు అరెస్ట్‌లు చేసినట్లు ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం లగచర్లలో జాతీయ ఎస్టీ కమీషనర్ పర్యటించనున్న నేపథ్యంలో కడ్తాల్ పోలీసులు మాజీ జడ్పిటిసి దశరథ్‌నాయక్‌తో పాటు స్థానిక నాయకులను ముందస్తు అరెస్ట్‌చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా దశరథ్‌నాయక్ మాట్లాడుతూ లగచర్ల గిరిజనులకు అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఊరుకోబోమని, తన జాతి ప్రజలకు న్యాయం కొరకు ఎస్టీ కమిషనర్‌ను కలిసేందుకు బయలుదేరిన తమను కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులతో అక్రమంగా అరెస్టు చేయించినట్లు తెలిపారు. గిరిజనుల పక్షానా నిలిచి వారికి న్యాయం జరిగేవరకు ఎన్నిసార్లైనా జైలుకి



వెళ్ళడానికి తాను సిద్ధమన్నారు. ఇప్పటికైనా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం గిరిజనుల పట్ల వివక్ష, గిరిజన నాయకులపై కక్ష సాధింపు మానుకొని అక్రమంగా అరెస్టు చేసిన గిరిజన సంఘాల నాయకులను వెంటనే విడుదల చేసి వారిపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తేయాలని దశరథ్‌నాయక్ డిమాండ్ చేశారు. ముందస్తు అరెస్ట్ అయిన వారిలో పిఎసిఎస్ డైరెక్టర్ సేవ్య నాయక్, మాజీ సర్పంచ్ హరిచంద్‌నాయక్, మాజీ ఉప సర్పంచ్ శారదా పాండు, నాయకులు శ్రీను, మహేష్, అంజి, శ్రీకాంత్, రాజు, జగన్, రాజేష్, భీమన్ తదితరులున్నారు.

## మాజీ ఎమ్మెల్యే మంచి రెడ్డిని కలిసిన కొండాపురం శ్రీశైలం



యాచారం,మేజర్ న్యూస్ ( నవంబర్ 18): యాచారం మండలం నంది వనపర్తి గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కొండపురం శ్రీశైలం దంపతులు ఇబ్రహీంపట్నం మాజీ శాసనసభ్యులు మంచిరెడ్డి కిషన్ రెడ్డిని సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీశైలం మాట్లాడుతూ... బిఆర్ఎస్ పార్టీ హయాంలో మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి నేతృత్వంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిం దన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన మంచి పనులు ప్రజల గుండెల్లో చిరస్మర ణీయంగా నిలిచి పోయి ఉన్నాయని, తమ పార్టీని మళ్ళీ ప్రజలు ఆదరి స్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. తన పుట్టినరోజు సందర్భంగా మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆశీర్వాదం కోసం కుటుంబ సమేతంగా ఆయనను కలిసి ఆశీర్వాదం పొందినట్లు తెలిపారు.

# పడిపూజకు ఆహ్వానం...



మణికొండ, మేజర్ న్యూస్(నవంబర్ 18)ః మణికొండ మున్సిపల్‌లోని ఈ నెల 20వ తేదిన లాలమ్మ గార్డెన్స్‌లో దిలీప్ సూపర్ మార్కెట్ వద్ద నిర్వహించే పడిపూజ కార్యక్రమానికి హాజరు కావాలని కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు ముత్యాలు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహక అధ్యక్షులు కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి ఎమ్మెల్యేను కలిసిన బి.ఎన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ శేఖర్ రెడ్డి



యాచారం, మేజర్ న్యూస్ (నవంబర్ 18 ): కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డిని బి.యన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి చంద్రశేఖర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకు లిమిటెడ్ వైస్ చైర్మన్ కొత్త కుర్మ సత్తయ్యతో కలిసి సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయనకు పుష్పగుచ్ఛాలు ఇచ్చి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటేశ్వర గౌడ్ ఉన్నారు.

సూర్య
www.suryaa.com



# అక్రమ అరెస్టులు చేస్తే గిరిజనుల తిరుగుబాటు తప్పదు

● కాంగ్రెస్‌కు పతనమే ● లగచర్ల రైతులకు న్యాయం జరిగేంతవరకు గిరిజన విద్యార్థి సంఘం ఉద్యమం ఆగదుగిరిజన విద్యార్థి సంఘం ● దోమ అధ్యక్షులు సునీల్



దోమ, మేజర్‌న్యూస్ (నవంబర్ 18)ః వికారాబాద్ జిల్లా దోమ మండల గిరిజన విద్యార్థి సంఘం అధ్యక్షులు సునీల్ నాయక్‌ను అక్రమంగా అరెస్టు చేసి దోమ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. లగచర్ల ఘటనపై గిరిజనులతో మాట్లాడటానికి వెళుతున్న నాయకులను అడ్డుకోవడం ప్రజాస్వామ్యం కాదని ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎవరితోనైనా మాట్లాడ వచ్చని కనీసం మాట్లాడే స్వేచ్ఛ కూడా లేకుండా కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన పేరుతో రాష్ట్రంలో రాక్షస పాలన చేస్తున్నారని ప్రజా ఉద్యమ నాయకులను ఎక్కడికి అక్కడ గృహనిర్బంధం చేస్తే ప్రశ్నించే నాయకులు ఎవరు ప్రజలకు అండగా ఉండవలసిన ప్రజాప్రతినిధులే వాళ్ల పాలిట యముళు అవుతున్నారని కొడంగల్‌లో రేవంత్ రెడ్డికి ఓటు వేసిన తప్పుకు గిరిజనులకు మంచి బుద్ధి చెబుతున్నారని సునీల్ నాయక్ అన్నారు. రేవంత్ రెడ్డి స్పందించి వెంటనే గిరిజనుల పైన అక్రమంగా పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలని హెచ్చరించారు.

# యాలాలలో శ్రీభక్త ఆంజనేయ స్వామి ధ్వజపున ప్రతిష్టాపన గ్రామ నాభిశిలా ప్రతిష్టాపన



యాలాలమేజర్ న్యూస్ (నవంబర్ 18)ః మండల కేంద్రంలో శ్రీభక్తఆంజనేయ స్వామి దేవాలయం ఆవరణంలో ధ్వజస్థాపన ప్రతిష్టాపన గ్రామ నాభిశిల (బొడ్రాయి) ప్రతిష్టాపన కార్తిక చతుర్థి మంగళవారం 19-11-2024 నుండి సప్తమి గురువారం 23-11-24 వరకు ధ్వజ పున: ప్రతిష్టాపన గ్రామనాభిశిలా బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవానికి ముస్తాబైన ఆలయం నేటి నుండి 19-11-24 ఉ5-30ని,లకు సుప్రభాత సేవ ఉ7:30ని,లకు గ్రామనాభి శిల ధ్వజము ఊరేగింపు,20-11-24ఉ 5:30 నుండి 8:00 గంటల వరకు శాంతి పాఠం,గోమాత పూజ, హోమం,తీర్థ ప్రసాదం వితరణ, 21-11-24 మధ్యాహ్నం 12:40 లకు ధ్వజ స్థాపన నాభి శీలా( బొడ్రాయి ) ప్రతిష్టాపన మహోత్సవం తీర్థ ప్రసాదం వితరణ కలదు శ్రీ భక్త ఆంజనేయస్వామి దేవాలయం భక్త బృందం,ఆలయ కమిటీ గ్రామస్తుల ఆధ్వర్యంలో భక్తులు అధిక సంఖ్యలో వచ్చి తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఉన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 18):
రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందిన సంఘటన కొడంగల్ మండలంలో జరిగింది. కొడంగల్ ఎస్సై జీవీ.సత్యనారాయణ తెలిపిన వివరాల మేరకు దౌల్తాబాద్ మండలానికి చెందిన బొక్క వెంకటమ్మ కుమారుడు బొక్క సురేశ్ (17) స్నేహితులు అలీ, మహేందర్‌తో కలిసి ఆదివారం కొడంగల్‌లో జరిగిన సదర్ ఉత్సవాలకు వచ్చారు. తిరుగు ప్రయాణంలో ద్విచక్రవాహనంపై దౌల్తాబాద్‌కు వెళ్తుండగా చిట్లపల్లి టోల్‌గేటు సమీపంలో లారీని వెనక నుంచి ఢీకొట్టారు. ఈ సంఘటనలో తీవ్ర గాయాలైన సురేశ్‌ను చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలిస్తుండగా మన్నెగూడ దగ్గర మృతి చెందాడు. మిగతా ఇద్దరు స్నేహితులు అలీ, మహేందర్‌కు గాయాలు కావడంతో చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించారు. ఈ సంఘటనపై మృతుడి తల్లి బొక్క వెంకటమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# ఎట్టకేలకు నెరవేరిన మెట్లకుంట వాసుల కోరిక

బొంరాస్‌పేట్, నవంబరు 18 (మేజర్ న్యూస్):
ఎట్టకేలకు మెట్లకుంట వాసుల కోరిక నెరవేరింది. ఇటీవల కొడంగల్ నియోజకవర్గంలో బీటీ రోడ్ల కోసం ప్రభుత్వం నిధులు మంజూర్ చేసింది. అందులో హైదరాబాద్- బీజాపూర్ అంతరాష్ట్ర రహదారి మెట్లకుంట చెక్‌పోస్టు నుంచి మెట్లకుంట గ్రామం మీదుగా బొంరాస్‌పేట్ పెట్రోల్‌బంక్ వరకు రూ.4 కోట్ల 20 లక్షలతో డబుల్ రోడ్డు మంజూరైంది. అదే విధంగా మెట్లకుంట నుంచి లోతుకుంట తండా, గుబ్బడితండా వరకు సింగిల్ రోడ్డు ఏర్పాటుకు రూ.3 కోట్ల 24 లక్షల 50 వేలు మంజూరయ్యాయి. రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూర్ చేయడంతో ఎన్నో ఏళ్ల కల నెరవేరిందని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. అదే విధంగా 163 అంతరాష్ట్ర రహదారి నుంచి కొత్తూర్ మీదుగా దేవనూర్ వరకు రూ.10 కోట్ల 10 లక్షలతో బీటీ రోడ్డు మంజూర్ చేస్తూ ప్రభుత్వం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 18):
రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందిన సంఘటన కొడంగల్ మండలంలో జరిగింది. కొడంగల్ ఎస్సై జీవీ.సత్యనారాయణ తెలిపిన వివరాల మేరకు దౌల్తాబాద్ మండలానికి చెందిన బొక్క వెంకటమ్మ కుమారుడు బొక్క సురేశ్ (17) స్నేహితులు అలీ, మహేందర్‌తో కలిసి ఆదివారం కొడంగల్‌లో జరిగిన సదర్ ఉత్సవాలకు వచ్చారు. తిరుగు ప్రయాణంలో ద్విచక్రవాహనంపై దౌల్తాబాద్‌కు వెళ్తుండగా చిట్లపల్లి టోల్‌గేటు సమీపంలో లారీని వెనక నుంచి ఢీకొట్టారు. ఈ సంఘటనలో తీవ్ర గాయాలైన సురేశ్‌ను చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలిస్తుండగా మన్నెగూడ దగ్గర మృతి చెందాడు. మిగతా ఇద్దరు స్నేహితులు అలీ, మహేందర్‌కు గాయాలు కావడంతో చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించారు. ఈ సంఘటనపై మృతుడి తల్లి బొక్క వెంకటమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాలు

## నేడు కళా యాత్రకు జిల్లాలో శ్రీకారం



మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 18)ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు అయి ఏడాది పూర్తయిన సందర్భంగా 'ప్రజాపాలన-ప్రజా విజయోత్స వాలు -2024' కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించబడుతున్నాయి. ఈ క్రమంలో మంగళవారం ఉదయం 10:30 గంటలకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో కళాయాత్ర కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ శుభారంభం చేయనున్నారు. ఈ కార్యక్రమం ఈ నెల 19వ, తేదీ నుంచి వచ్చే నెల 7వ, తేదీ వరకు జిల్లాలోని అన్ని మండలాల్లో కొనసాగుతుంది. కళాయాత్ర ద్వారా ప్రజా పాలనలో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరుని, విజయాలను ప్రజలందరికీ చేరువ చేయడం ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం దృష్టి పెట్టింది. ప్రజల అభివృద్ధి, సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. అందరం కలిసికట్టుగా ఈ విజయోత్సవాల్లో పాల్గొని, ప్రభుత్వం చేపట్టిన ప్రయోజనాలను ప్రతి ఇంటికి చేరవేయాలని జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ పేర్కొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులు పెండింగ్ పెట్టొద్దు

## - అధికారులకు కలెక్టర్ ఆదేశం



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 18) : ప్రజావానికి వచ్చిన ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టొద్దని అధికారులను కలెక్టర్ నారాయణ రెడ్డి ఆదేశించారు. సోమవారం నాటి ప్రజావాణికి (41) ఫిర్యాదులు అందాయని, ప్రజల నుండి స్వీకరించిన ఫిర్యాదులను పెండింగ్ లేకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా తమ సమస్యలు తెలపడానికి వచ్చిన ప్రజల వద్ద నుంచి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీతలతో కలిసి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా వెంట వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో వివిధ అంశాలపై 41 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. రెవెన్యూ శాఖ %-% 36 , ఇతర శాఖలకు %-% 5 మొత్తం 41 దరఖస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రతీమా సింగ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఐనాపూర్ ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం




దోమ, మేజర్‌న్యూస్ (నవంబర్ 18)ః ప్రాథమిక పాఠశాల ఐనాపూర్ యందు బాలల దినోత్సవం సందర్భంగా స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి దోమ మండల విద్యాధికారి వెంకట్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా పాఠాలు బోధించడం ద్వారా ఉపాధ్యాయ అనుభవాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాబు చంద్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మేగ్య, ఉపాధ్యాయులు శ్రీనివాస్, రవికుమార్, సూర్య, ముజిబ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు. డీఈఓ గా మధుప్రియ, ఎంఈఓ గా శ్రీవల్లి, ప్రధానోపాధ్యాయులుగా నవ్యశ్రీ లు వ్యవహరించారు.

# ఆరు గ్యారంటీల అమలులో సీఎం రేవంత్ రెడ్డి విఫలం

## మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు





తుర్కయంజాల్, మేజర్ న్యూస్,(నవంబర్ 18): సీఎం రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీలను బందు పెట్టి మూసి దుకాణాన్ని ముందు పెట్టాడని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు,మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అన్నారు.సోమవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీలోని జేబీ గ్రౌండ్ లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాధవరం నరసింహా రావు ఆధ్వర్యంలో తెలంగాణ అమర వీరుల స్మారక క్రికెట్ టోర్నమెంట్ (తెలంగాణ చా%శీ%పియన్స్ ట్రోపి) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన హరీష్ రావు, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి లు మాట్లాడుతూ కెసిఆర్ హయాంలో తెలంగాణ రాష్ట్రాన్ని నెంబర్ వన్ రాష్ట్రంగా అభివృద్ధి చేస్తే సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని ఆగం చేస్తుండనీ అన్నారు. నిరుపేదలు కట్టుకున్న ఇండ్లను హైడ్రా పేరుతో కూల్చివేసి రోడ్డున పడేశారని అన్నారు.మూసి ముసుగులో రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల ఇండ్లు కూల్చితే సహించేది లేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సంవత్సర కాలంలో తెలంగాణ రాష్ట్రానికి చేసింది ఏమీ లేదని, ప్రజల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా అవిఫలమయ్యారన్నారు. విద్యార్థులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా కాలం గడుపుతూ వస్తుందన్నారు. యువకులు క్రికెట్ క్రీడల్లో రాణించి ఇండియాటీమ్ లో ఆడేందుకు అభివృద్ధి చెందాలన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడ్డాయని అన్నారు. అనంతరం క్రికెట్ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్, హైదారాబాద్ క్రికెట్ అసోసియేషన్ చైర్మన్ జగన్ మోహన్ రావు, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సత్తు వెంకటరమణ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కందాడ లక్ష్మారెడ్డి,బొక్క గౌతమ్ రెడ్డి, వంగేటి లక్ష్మారెడ్డి, సామ సంజీవ రెడ్డి, కొండూరి వెంకటేష్, కొండ్రు ప్రవీణ్,గుండ్ల రాజి రెడ్డి,తుమ్మలపల్లి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

# స్వస్థిక్ రియల్ లావాదేవీలపై ఐటీ సోదాలు


రియల్ వ్యాపారి ఇంట్లోకి వెళ్తున్న ఐటీ అధికారులు



పరిశ్రమలో సోదాల అనంతరం బయటకి వస్తున్న ఐటీ బృందం

ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (నవంబరు 18): రంగారెడ్డి జిల్లా ఫరూఖ్‌నగర్ మండలం ఎలికట్ట గ్రామ పరిధిలో గల స్వస్తిక్ గ్రూప్స్ సంస్థలపై ఇన్‌కంటాక్స్ అధికారులు దాడులు చేసి సోదాలు నిర్వహించారు. సోమవారం తెల్లవారు జాము నుండే ఎలికట్ట గ్రామపరిధిలో గల స్వస్తిక్ గ్రూప్స్‌కు చెందిన మిర్చీ పొడి పరిశ్రమ, ఎలైట్ (ప్లైవుడ్), ఫోర్ ఆగ్రో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీల్లో ఐటీ అధికారులు సోదాలు నిర్వహించారు. స్వస్తిక్ రియల్ ఎస్టేట్ సంస్థ ఎలికట్ట గ్రామ శివారులో రూ.300 కోట్ల విలువైన భూములను విక్రయించింది. అయితే మార్కెట్ ధరకన్నా ఎక్కువ ధరను చూపిస్తూ ఈ భూములు అమ్మినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన లావాదేవీల్లో పలు చెక్కులకు సంబంధించి ఐటీ శాఖ స్వస్తిక్ సంస్థకు నోటీసులు జారీ చేసింది. కాగా ఇన్‌కంట్యాక్స్ అధికారులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా సదరు చెక్కులను విత్‌డ్రా చేయడంతో ఈ ఐటీ సోదాలు జరిగినట్లు స్పష్టమవుతుంది.

**పట్టణంలో వ్యాపారవేత్తల ఇళ్లలోనూ..**

ఎలికట్ట పరిధిలో ఉన్న స్వస్తిక్ సంస్థలతో పాటు పట్టణానికి చెందిన ఇరువురు వ్యాపారవేత్తల ఇళ్లలోనూ ఇన్‌కంట్యాక్స్ అధికారులు సోదాలు నిర్వహించారు. స్వస్తిక్ సంస్థ విక్రయాలు చేపట్టిన సదరు భూములను ఓ వ్యాపారవేత్త స్వస్తిక్ సంస్థకు అమ్మినవారిలో ఉన్నారు. మరొకరు పట్టణంలో ప్రముఖంగా ఫైనాన్స్ వ్యాపారం నిర్వహిస్తున్నారు. వీరి కార్యాలయాలతో పాటు ఇళ్లలోనూ ఐటీ అధికారులు సోదాలు నిర్వహించి రికార్డులను, దస్తావేజులను పరిశీలిస్తున్నారు.


ప్రత్యేక బలగాలతో ఎలికట్ట పరిశ్రమ లోపల ఉన్న ఐటీ అధికారులు

# పరిగి డిఎస్పీగా శ్రీనివాస్...

- లగచర్ల ఘటనలో పరిగి డి.ఎస్.పి కరుణాసాగర్ రెడ్డిపై బదిలీ వేటు...
- డీజీపి కార్యాలయానికి అటాచ్...


పరిగి డిఎస్పీ శ్రీనివాస్.

పరిగి,మేజర్ న్యూస్ (నవంబర్ 18):పరిగి అదనపు డిఎస్పీగా భాద్యతలు చేపట్టిన ఎన్. శ్రీనివాస్ పూర్తి స్థాయి డీఎస్పీగా కొనసాగను న్నారు. పరిగి డీఎస్పీగా విధులు నిర్వహిస్తున్న కరుణ సాగర్ రెడ్డి డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేశారు. పరిగి అదనపు డిఎస్పీగా కొనసాగుతున్న శ్రీనివాస్‌ను డీఎస్పీగా నియ మించారు. ఇటీవల పరిగి సిఐగా విధులు నిర్వహించి డీఎస్పీగా పదోన్నతి పొందిన శ్రీనివాస్ లగచర్ల ఘటన నేపథ్యంలో పరిగి డిఎస్పీ కార్యాలయంలో ప్రత్యేకంగా అదనపు డిఎస్పీగా భాద్యతలు చేపట్టారు. కొడంగల్ నియోజక వర్గంలోని దుద్యాల్ మండల పరిధిలోని లగచర్ల గ్రామంలో జిల్లా కలెక్టర్, ఇతర అధికారులపై జరిగిన దాడి ఘటన నేపథ్యంలో పోలీస్ ఉన్నతా ధికారులు చర్యలు చేపట్టినట్లు సమాచారం.ఈ ఘటనపై మరి కొంతమంది అధికారులపై వేటుపడే అవకాశం ఉన్నట్లు సమాచారం.

# హైతాబాద్ బీరప్ప పూజలో ఎమ్మెల్యే యాదయ్య



షాబాద్ మేజర్ న్యూస్ (నవంబర్ 18):షాబాద్ మండలంలోని హైతాబాద్ గ్రామంలో జరుగుతున్న బీరప్ప పండుగలో పాల్గొన్న చేవెళ్ల నియోజకవర్గం శాసనసభ్యులు గౌరవ శ్రీ కాలే యాదయ్య, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ ఎల్గంటి మధుసూధన్ రెడ్డి, షాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కావలి చంద్రశేఖర్, మాజీ సర్పంచులు మహమ్మద్ కాజమీయా పటేల్, రవీందర్ నాయక్, నర్సింలు, మహేందర్ గౌడ్, మాజీ ఎంపీటీసీలు కుమ్మరి చెన్నయ్య, అశోక్, నాయకులు చేవెళ్ల స్వామి, వెంకటేష్ కృష్ణ సుభాష్ రెడ్డి సంజీవరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అత్తిలి శ్రీనివాస్ రెడ్డి, సుద యాదయ్య,బేగరి శేఖర్, వెంకట రెడ్డి ,సత్యం, నర్సింలు ,కుమార్, ఆంజనేయులు ,సత్తయ్య, కిషోర్ నాయక్ ,శేఖర్, రవి, కృష్ణ,శంకర్, శ్రీరాములు, చంద్రారెడ్డి ,బాలయ్య, ప్రవీణ్ పాల్గొన్నారు.

# గోవుల సంరక్షణకు మార్వాడి సేవా సమితి

## ఆస్పత్రి నిర్మించడం అభినందనీయం – ఎంపీ ఈటెల రాజేందర్

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(నవంబర్ 18) :
గోవుల సంరక్షణకు మార్వాడి సేవా సమితి ఆధ్వర్యంలో గోమాత వైద్య ఆస్పత్రి నిర్మాణం చేపట్టడం అభినందనీయమని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ అన్నారు. పోచారం మున్సిపాలిటీ కొర్రెముల పరిధిలోని మార్వాడి కమ్యూనిటీ హాల్‌లో సోమవారం మార్వాడి సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హాయ్ మాత మందిరం ప్రారంభం, గోశాల పూజా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ గోమాత సంరక్షణకు మార్వాడి సమాజం 4 ఎకరాల విస్తీర్ణంలో కోట్ల రూపాయాల ఖర్చుతో గోమాత ఆస్పత్రి నిర్మాణం చేయడం గొప్పవిషయమని, మార్వాడిల అభ్యునతికి తన సహకారం ఎప్పుడు ఉంటుందని తెలిపారు. అనంతరం మార్వాడి సమితి సభ్యులు ఎంపి ఈటెల రాజేందర్‌ను, బిజేపి మేడ్చల్ నియోజకవర్గం ఇన్‌చార్జ్, రాష్ట్ర కార్యవర్గం సభ్యులు, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డిని, శామీర్‌పేట్ మాజీ ఎంపీపీ చంద్రశేఖర్ యాదవ్‌లను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సొల్లేటి కరుణాకర్, పోలగోని మహేష్ గౌడ్, పోలగోని వికాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


ప్రారంభోత్సవం కార్యక్రమంలో మాట్లాడుతున్న ఈటెల.








# ఇదేందయ్యా తుడుం గణేష్

- దుకాణాల వద్ద ఐదు వేలు వసూలు
- డబ్బులిస్తే చిన్న చిన్న దుకాణాలకు అనుమతి
- నాల్గవ వార్డులో కౌన్సిలర్ దోపిడి




మేడ్చల్, మేజర్ న్యూస్ (నవంబర్ 18) :
మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలోని నాల్గవ వార్డు కిష్టాపూర్ గ్రామంలో రోడ్డు పక్కన చిరు వ్యాపారస్తులు ఏదైనా దుకాణం పెట్టుకో వాలనుకున్నా స్థానిక కౌన్సిలర్ తుడుం గణేష్ అడిగింది ఇవ్వాల్సిందే లేదంటే అక్కడి నుంచి మూట ముళ్ళ సదరాల్సిందే అని పలువురు స్థానిక చిరు వ్యాపారులు గుసగుసలాడు కుంటున్నారు. ఈ వసూళ్ల తంతు గత కొన్ని నెలల నుండి సాగుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. నిజానికి రోడ్ల పక్కన పాన్ షాప్, కూరగాయల దుకాణం, ఫ్రూట్ షాప్‌లు పెట్టాలంటే పురపాలక శాఖ అనుమతులు పొందాల్సి ఉంటుంది. అయితే ఇందుకు నాల్గవ వార్డులోని కిష్టాపూర్ లో మాత్రం పురపాలక శాఖ కార్యాలయం మెట్లు ఎక్కకున్నా స్థానిక కౌన్సిలర్ తుడుం గణేష్ చేయి తడిపితే చాలు అనుమతి లభించినట్లేనని గ్రామంలో గుసగుసలు వినిపిస్తున్నాయి. రోడ్డు పక్కన ఏదైనా షాపు పెట్టాలంటే సదరు నాయకుడికి ఐదు వేలు ఇస్తే చాలు అనుమతి లభిస్తుందని పేరు చెప్పడానికి ఇష్టపడని చిరు వ్యాపారి ఒకరు తెలిపారు. అయితే ఈ నేతకు పురపాలక సిబ్బంది ఒకరు సహకరిస్తుండడంతో ఇద్దరు కలిసి ఈ దందా సాగిస్తున్నట్లు గ్రామంలో విమర్శలు వినిపిస్తున్నాయి. దీనివల్ల పురపాలక సంఘంకు రావాల్సిన ఆదాయానికి గండి పడుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

# కడ్తాల్ టోల్‌ప్లాజా ఎదుట ఘోర రోడ్డు ప్రమాదం

- నిలిపివున్న లారీని ఢీకొట్టి బైక్‌పై ఉన్న ఇద్దరు యువకులు దుర్మరణం
- కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్న పోలీసులు


ప్రమాదంలో మృతిచెందిన తుప్పరి రాజు, సిద్ధిగారి మహేష్

కడ్తాల్, మేజర్ న్యూస్ (నవంబర్ 18): కడ్తాల్ మండల కేంద్రం సమీపంలోని టోల్‌ప్లాజా ఎదుట హైద్రాబాద్ – శ్రీశైలం జాతీయ రహదారి పక్కన ఆదివారం అర్ధ రాత్రి జరిగిన ఘోర రోడ్డుప్రమాదంలో ఇద్దరు యువకులు దుర్మరణం చెందారు. కడ్తాల్ సి.ఐ శివప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన తుప్పరి రాజు (24), సిద్ధిగారి మహేష్ (24)లు ఆదివారం ఓ ఫంక్షన్ నిమిత్తం బైక్‌పై ఆమనగల్లుకు వెళ్ళి తిరిగి అర్ధరాత్రి 1గంట సమయంలో కడ్తాల్‌కు వస్తుండగా మార్గమధ్యంలోని టోల్‌ప్లాజా సమీపంలో ఎలాంటి ప్రమాద సూచికలు వాడకుండ, ఇండికేటర్లు వేయకుండ రహదారి పక్కన నిలిపివున్న లారీని ఢీకొట్టి బలమైన రక్తగాయాలై అక్కడికక్కడే మృతిచెందినట్లు సి.ఐ తెలిపారు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని మృతుడు తుప్పరి రాజు సోదరుడు తుమ్మరి మహేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకొని రాజు, మహేష్‌ల మృతదేహాలను కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించినట్లు సి.ఐ శివప్రసాద్ తెలిపారు.

# రైతు సంక్షేమమే సహకార సంఘం లక్ష్యం

### చైర్మన్ చేగూరి భరత్ కుమార్. మరణించిన రైతు కుటుంబానికి రూ. 25 వేలు ఆర్థిక సహాయం అందజేత



అబ్దుల్లాపూర్ మెట్, మేజర్ న్యూస్ (నవంబర్ 18) : మరణించిన రైతు కుటుంబానికి బాటసింగారం రైతు సేవా సహకార సంఘ అధ్యక్షులు చేగూరి భరత్ కుమార్ రూ. 25 వేలు చెక్కును అందజేసినారు. అబ్దుల్లాపూర్ మెట్ మండలం బాటసింగారం గ్రామానికి చెందిన ఏసురి గాలయ్య అనారోగ్యంతో రెండు నెలల క్రితం మరణించడం జరిగింది. ఈ మేరకు సహకార సంఘం నుంచి మృతుడి కుటుంబ సభ్యులకు రూ. 25 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ భరత్ మాట్లాడుతూ సంఘ సభ్యులైన రైతులు అకాల మరణం చెందితే వారి పై ఆధారపడి ఉన్న కుటుంబ సభ్యులకు తమ సొసైటి నుంచి ఆర్థికంగా చేయూతను అందిస్తున్నామన్నారు. పేద రైతులకు తమ సహకార సంఘం ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. తమ సొసైటీ ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందిస్తున్నామన్నారు. రైతుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామన్నారు. రైతు శ్రేయస్సు కోసం తమ పాలకవర్గం శక్తవంచన లేకుండా కృషి చేస్తుందన్నారు. ఆర్థికకంగా సహకరించిన చైర్మన్ చేగూరి భరత్ కు మృతుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ మొగుళ్ళ యాదిరెడ్డి, మేనేజర్ జక్కుల ఐలేష్, రైతులు మూల కిరణ్, గంగనిమోని బాల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు వైద్యం విద్య ఉచితంగా అందించాలి



కందుకూరు, మేజర్ న్యూస్ (నవంబర్ 18): వైద్యం, విద్యా, ఉపాధి, ఇల్లు, భూమి' ప్రజలకు ఉచితంగా అందించాలని కోరారు.ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకుసోమవారం రోజున రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు అబ్దుల్ రెహమాన్, టి రవీందర్, జిల్లా కన్వీనర్ అమరేందర్,కో కన్వినర్ రాము, నాగార్జున,జిల్లా నాయకులు రంజిత్, శేఖర్,భాస్కర్, చక్రపాణి ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

# హజ్రత్ అలీ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటాం

### ఎమ్మెల్యే కెపి.వివేకానంద్




జగద్గిరిగుట్ట మేజర్ న్యూస్ : హజ్రత్ అలీ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. 126 జగద్గిరిగుట్ట డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు హజరత్ అలీ జ్ఞాపకార్థం ఆదివారం సాయంత్రం నిర్వహించిన ఫతేహా చెహ్లుం సంతాప సభ కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను నిత్యం ప్రజా ప్రతినిధుల దృష్టికి తెచ్చి సమస్యల పరిష్కారంలో నిరంతరం పోరాడిన సీనియర్ నాయకులు హజరత్ అలీ మరణం వారి కుటుంబ సభ్యులకే కాదు బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు అని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ వారి కుటుంబ సభ్యులకు ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా హజరత్ అలీ జ్ఞాపకార్థం కురాన్ లోని పవిత్ర ప్రవచనాలను ముద్రిస్తూ రూపొందించిన పోస్టర్ ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వేణు యాదవ్, జై హింద్, సయ్యద్ రషీద్, పాషా భాయ్, సల్మాన్, షేఖ్ ఖాదర్, చంద్రశేఖర్, యాదగిరి, సయ్యద్ ముంతాజ్ అలీ, సయ్యద్ ఇంతియాజ్, సయ్యద్ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

### వినియోగదారులు సహకరించాలి : విద్యుత్ ఏఈ జంగయ్య



యాచారం, మేజర్ న్యూస్ (నవంబర్ 18): విద్యుత్ లైన్లలో మరమ్మతుల కారణంగా మంగళవారం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4:30 వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ ఏఈ జంగయ్య తెలిపారు. విద్యుత్ తీగలకు తగిలే చెట్ల కొమ్మలను తొలగించే కార్యక్రమం యాచారం మండలంలోని 11 కెవి కొత్తపల్లి, మొండి గౌరెల్లి, కొత్త పల్లి తండా , వ్యవసాయ రైతులు,విద్యుత్ వ్యాపారులకు, వినియోగదారలకు కరెంట్ సరఫరా నిలిపివేయబడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ విషయాన్ని విద్యుత్ వినియోగ దారులు గమనించి సహకరించాలని కోరారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

### ఎమెల్సీ శంభీపూర్ రాజు





దుందిగల్ మేజర్ న్యూస్ : ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు ఎమెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు, సంఘ సభ్యులు శంభిపూర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడమే తన లక్ష్యమని తెలిపారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. అదేవిధంగా పలు శుభకార్యాల వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరవ్వాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు.

# మహారాష్ట్ర అర్జునుని మార్గవ్‌లో ప్రచారం చేస్తున్న విజయ రెడ్డి





జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్; మహారాష్ట్ర ఎన్నికల ప్రచా రంలో భాగంగా అర్జునుని మార్గవ్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థి దిలీప్ బాన్సుద్ బావ్ తో కలిసి కాంగ్రెస్ పార్టీని గెలిపిం చాలని కోరుతూ టిపిసిసి ప్రధాన కార్యదర్శి, ఖైరతాబాద్ ఇంచార్జ్, ఖైరతాబాద్ కంటెస్టెడ్ ఎం.ఎల్.ఏ పి విజయ రెడ్డి ప్రచారం నిర్వహించారు.

# తాటి చెట్టు పై నుండి పడి గీతాకార్మికుడు మృతి



అబ్దుల్లాపూర్ మెట్, మేజర్ న్యూస్ (నవంబర్ 18) : ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి జారి పడి గీతా కార్మికుడు మృతి చెందిన సంఘటన అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్ లో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధి అబ్బగోని శంకరయ్య (60) రోజు మాదిరిగానే కల్లు తీసేందుకు సోమవారం ఉదయం తాటి వనాల్లోకి వెళ్లాడు. అదే సమయానికి కుటుంబ సభ్యులందరు పని నిమిత్తం నగరానికి వెళ్లారు. సాయంత్రం 5 గంటలకు కుటుంబ సభ్యులు ఇంటికి తిరిగి రాగ శంకరయ్య కనిపించలేదు. అతని కోసం చుట్టు పక్కల ఆరా తీయగా ఎలాంటి సమాచారం లభించలేదు. దీంతో కుటుంబ సభ్యులు శంకరయ్యను వెతుక్కుంటూ తాటి వనాల వైపు వెళ్లారు. చాకలిబండ సమీపంలో ఉన్న ఓ తాటి చెట్టు వద్ద శంకరయ్య విగతజీవిగా కనిపించాడు. తాటి చెట్టు ఎక్కే క్రమంలో శంకరయ్య తాటి చెట్టు పై నుండి ప్రమాదవశాత్తు జారి కిందపడ్డాడు. మొకుతో తాటి చెట్టు మొదలు వద్ద ఉన్న శంకరయ్య తలకు, శరీరానికి బలమైన రక్తగాయాలు కావటంతో అక్కడికి అక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియాకు తరలించి ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ఎవెక్సియా లైఫ్కేర్ అర్ధ సంవత్సర ఫలితాలలో అత్యధిక వృద్ధిని సాధించింది

సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఫార్మాస్యూటికల్స్, కెమికల్స్, ఇంటర్మీడియట్లు మరియు వినియోగ వస్తువుల తయారీ రంగాల్లో ప్రముఖ సంస్థ అయిన ఎవెక్సియా లైఫ్కేర్ లిమిటెడ్ సెప్టెంబర్ 30, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరంలో ఆర్థిక ఫలితాల్లో అద్భుతమైన వృఎద్ధిని నమోదు చేసింది. త్రైమాసిక పనితీరు లో కార్యకలాపాల ద్వారా ఎవెక్షియా యొక్క ఆదాయం 169.61% పెరిగింది, సెప్టెంబర్ 30, 2024తో ముగిసిన అర్ధ-సంవత్సరానికి, ఏవెక్షియ ఆదాయంలో 99.43% పెరుగుదలను నివేదించింది, వ్యూహాత్మక పెట్టుబడులు మరియు విస్తరణలు ఎవెక్సియా తన కార్యాచరణ సామర్థ్యాలను బలోపేతం చేయడానికి ఒక ముఖ్యమైన చర్యగా, 18,600 పూర్తిగా చెల్లించిన ఈక్విటీ షేర్ల ప్రిఫరెన్షియల్ సబ్స్క్రిప్షన్ కోసం డిపోన్డ్ బయో ప్రైవేట్ లిమిటెడ్తో టర్మ్ షీట్ను అమలు చేస్తున్నట్లు ప్రకటించింది. వాటా జారీ మరియు కేటాయింపు పూర్తయిన తర్వాత, ఎవెక్సియా పోస్ట్-ఇష్యూ షేర్ క్యాపిటల్లో 65% వాటాను కలిగి ఉంటుంది, మిగిలిన 35% వాటాను డిపోన్డ్ బయో యొక్క ప్రస్తుత వాటాదారులచే ఉంచబడుతుందన్నారు.

# విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు ఎంతో అవసరం

–యూత్ రోలర్ స్కేటింగ్ సత్తా చాటిన చేవెళ్ల వివేకానంద స్కూల్ –13మంది గోల్డ్, 7మంది సిల్వర్, బ్రాంచ్ మెడల్ సాధించిన 10మంది




చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 18)ః విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు ఎంతో అవసరమని వివేకానంద స్కూల్ యాజమాన్యం డాక్టర్ కొరడాల నరేష్ అన్నారు. నగరంలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియంలో జరిగిన యూత్ రోలర్ స్కేటింగ్‌లో చేవెళ్ల వివేకానంద ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు 30మంది పాల్గొనగా 13మంది విద్యార్థులు గోల్డ్ మెడల్, 7మంది సిల్వర్ మెడల్, 10 బ్రాంచ్ మెడల్ సాధించారు. వరల్డ్‌ఛాంపియన్షిప్‌లో చేవెళ్ల వివేకానంద స్కూల్ విద్యార్థులు రెండో స్థానంలో నిలిచారు. ఈసందర్భంగా స్కూల్ యాజమాన్యం కొరడాల నరేష్ మాట్లాడుతూ.... విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు అవసరమని, క్రీడల్లో రాణిస్తే మంచి గుర్తింపు ఉంటుందన్నారు. యూత్ రోలర్ స్కేటింగ్ పోటీలో విద్యార్థులు మంచి ప్రతిభ కనబర్చి బహుమతులు సాధించడం అభినందనీయమన్నారు. విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సాహించేందుకు తమ పాఠశాల ఎల్లప్పుడు ముందుంటుందని తెలిపారు. స్కేటింగ్‌లో సత్తా చాటిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.



# విద్యార్థులలో చదవాలన్న ఆకాంక్ష కల్పించాలి

జిల్లెలగూడ ప్రభుత్వ పాఠశాలలో కె ఎల్ ఆర్ చిన్నారులకు స్టీల్ సామాను వితరణ




బాలాపూర్ మేజర్ న్యూస్( నవంబర్ 18):విద్యార్థులు పెద్ద లక్ష్యాలను పుస్తకాల్లో రాసుకొని రోజు మనం చేస్తూ ఆ దిశగా కష్టపడితే గమ్యం చేరుకోవచ్చునని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం నాడు మీర్పేట్ కార్పొరేషన్ జిల్లెలగూడ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్లేట్లు గ్లాసులు స్పూన్ తో సహా ఇతర స్టీల్ వస్తువులను అందజేశారు. దళిత సంక్షేమ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ ఇన్చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.... బాలాపూర్ మండలం టీచర్ల కొరత తీర్చేందుకు 30 మంది విద్యా వాలంటీర్లను తన కేఎల్ఆర్ ట్రస్ట్ ద్వారా ఇస్తానని హామీ ఇచ్చారు. ఏపీజే అబ్దుల్ కలాం స్ఫూర్తితో లీడ్ ఇండియాను స్థాపించి భారత సంక్షేమ వసతి గృహాల్లో చదువు పట్ల ఆసక్తి ఆకాంక్ష పెరిగేలా చేసామన్నారు. మంచి విద్యతో ప్రపంచాన్ని జయించే శక్తి పేదరికం పోగొట్టే శక్తి వస్తుందని పిల్లల్లో ప్రేరణ నింపాలని కేఎల్ఆర్ త్వరలో లీడ్ ఇండియా ద్వారా స్కిల్ ట్రైనింగ్ ఇస్తామని లక్ష్మారెడ్డి భరోసా ఇచ్చారు. దక్షిణ మధ్య రైల్వే మాజీ ఉన్నతాధికారి అప్పికట్ల ప్రశాంత్ భూషణ్ కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు నాయకులు ఉన్నత పాఠశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకు రుణాలను ప్రతి సభ్యులకు అందిస్తాం

– మండల సమైఖ్య అధ్యక్షురాలు పుష్పలత



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 18)ః బ్యాంకు రుణాలను ప్రతి సభ్యునికి అందిస్తామని మండల సమైక్య అధ్యక్షురాలు పుష్పలత అన్నారు. ఇందిరా మహిళా శక్తి వారోత్సవాల్లో భాగంగా సోమవారం మహిళా శక్తి కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... సంఘాలలో లేని మహిళలను సంఘం సభ్యురాలుగా చేర్చుకుంటామన్నారు. చిరువ్యాపారులను ప్రోత్సహించడం జరుగుతుందని, బ్యాంకు రుణాలు ప్రతి సభ్యురాలుకు అందిస్తామన్నారు. వడ్డీలేని రుణాలు, నాటు కోళ్ల పెంపకం, మహిళా శక్తి క్యాంటీన్, మీట్ ఎనిమల్స్ పెంపకం ఏర్పాటుకు రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈసమావేశంలో మహిళా సంఘం సభ్యులు, ఎంపీఎం తదితరులు ఉన్నారు.

# యువత ఆధ్యాత్మిక భావం అలవర్చుకోవాలి

★ కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్‌రెడ్డి అభిషేక్ రెడ్డి

★ బుగ్గ రామలింగేశ్వర స్వామిని దర్శించుకొని, ప్రత్యేక పుజల నిర్వహణ



మంచాల, మేజర్ న్యూస్ (నవంబర్ 18) : సమాజంలో ప్రతి ఒక్కరూ ముఖ్యంగా యువత ఆధ్యాత్మిక భావం అలవర్చుకోవాలని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి తనయుడు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు అభిషేక్ రెడ్డి అన్నారు. సతీమణి స్నేహ రెడ్డితో కలిసి సోమవారం ఆయన ఆరుట్ల బుగ్గ రామలింగేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దక్షిణ కాశీగా పిలువబడే బుగ్గ రామలింగేశ్వర స్వామిని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో హాయిగా ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని ఆ స్వామి వారిని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు గురునాథ్ రెడ్డి, కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కావలి శ్రీనివాస్, ఎద్మ నరేందర్ రెడ్డి, పల్లాటి జయానందం, నాయకులు బైరిక రమాకాంత్ రెడ్డి, ఏర్పుల సురేష్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ పునఃనిర్మాణంలో భాగస్వామ్యం కావడం అదృష్టం

## ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్ కుమార్ రెడ్డి

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (నవంబరు 18): పురాతన దేవాలయ పునఃనిర్మాణంలో భాగస్వామ్యం కావడం అదృష్టంగా భావిస్తున్నానని మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని జానంపేటలో భవానీ మాత దేవాలయ పునఃనిర్మాణం సందర్భంగా తనవంతుగా రూ.4 లక్షల 44వేల 444 రూపాయలను ఎమ్మెల్సీ విరాళంగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రతి పౌరుడు ఆధ్యాత్మిక గొప్పతనాన్ని గ్రహించి దైవచింతనతో మెలగాలని సూచించారు. ఆలయ అభివృద్ధిలో తనవంతుగా సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని అన్నారు.

# యువనేత నందారం అశోక్ విరాళం

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (నవంబరు 18): పట్టణానికి చెందిన బీఆర్ఎస్ యువనేత నందానం అశోక్ యాదవ్ భవానీ మాత ఆలయ పునఃనిర్మాణం కోసం తనవంతుగా రూ.2లక్షల 22 వేల 222 రూపాయలను విరాళంగా అందించారు. అదేవిధంగా పట్టణంలోని శ్రీ శివమారుతి గీతా అయ్యప్ప మందిర రాజగోపుర నిర్మాణానికి రూ.5 లక్షల 16 వేలను విరాళంగా అందించారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, కౌన్సిలర్ బచ్చలి నరసింహ్మ, పిల్లి శేఖర్, మంగ కృష్ణ, దశరథ్, వీరేష్, తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

▸▸ జర్పుల రాధాకృష్ణ ట్రస్ట్ ద్వారా రూ.10వేల ఆర్థిక సహాయం అందజేసిన మాజీ జడ్‌పిటిసి ▸▸ మృతుల కుటుంబాలను ఓదార్చి రూ.15వేల ఆర్థిక సహాయం అందించిన ఫుడ్ కమిషన్ చైర్మన్





కడ్తాల్, మేజర్‌న్యూస్ (నవంబర్ 18): కడ్తాల్ మండల కేంద్రం సమీపంలోని టోల్‌ప్లాజా ఎదుట ఆదివారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన తుప్పరి రాజు, సిద్దిగారి మహేష్ ల మృతదేహాలను సోమవారం కడ్తాల్ తాజా మాజీ జడ్‌పిటిసి, జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్‌నాయక్, తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డిలు స్థానిక నాయకులతో కలిసి సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుల్లో తుప్పరి రాజు కుటుంబీకులకు జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఒక్కో కుటుంబానికి 5వేల రూపాయల చొప్పున 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని తాజా మాజీ జడ్‌పిటిసి దశరథ్‌నాయక్ అందజేశారు. అదే విధంగా జిఎస్ఆర్ యువసేన నాయకుడైన మృతుడు తుప్పరి రాజు కుటుంబానికి రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి 10వేల రూపాయలు, సిద్ధిగారి మహేష్ కుటుంబానికి 5వేల రూపాయల ఆర్థికసహాయం అందజేసారు. మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత సమయంలో దశరథ్‌నాయక్, గోలి శ్రీనివాస్‌రెడ్డిల వెంట జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ సభ్యులు బాచిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్, స్థానిక నాయకులు అంజి, మహేష్, శ్రీకాంత్, వెంకటేష్, కృష్ణ, శివ తదితరులు ఉన్నారు.

# త్వరలో జాతీయ రహదారి పనులు ప్రారంభం

–స్మశానవాటిక వద్ద అండర్ పాస్ ఏర్పాటు చేయాలని ఎంపీని కోరిన గ్రామస్థులు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 18)ః హైదరాబాద్–బీజాపూర్ జాతీయ రహదారి రెండు వారాల్లో ప్రారంభం కానుందని ఎంపీ కొండా విశ్వేశ్వర్ అన్నారు. బైపాస్ రోడ్డు చేవెళ్ల మీదుగా వెళ్తుండడంతో చేవెళ్ల స్మశానవాటిక వద్ద అండర్ పాస్ ఏర్పాటు చేయాలని సోమవారం చేవెళ్ల ఎంపీని కలిసి వినతి పత్రం సమర్పించారు. స్మశానవాటిక బైపాస్ రోడ్డు పక్కన ఉండటంతో గ్రామ ప్రజలు స్మశానవాటికకు వెళ్లడానికి ఇబ్బందిగా ఉంటుందని, అండర్ పాస్ ఏర్పాటు చేస్తే ఇబ్బందులు తొలగిపోతాయని ఎంపీ దృష్టికి ప్రజలు వైభవ్‌రెడ్డి తీసుకెళ్లారు. ఎంపీ సానుకూలంగా స్పందించి స్మశానవాటిక వద్ద అండర్ పాస్ ఏర్పాటు కోసం అధికారులతో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఎంపీని కలిసిన వారిలో మల్గారి విజయలక్ష్మిరమణారెడ్డి, యువనాయకులు డాక్టర్ మల్గారి వైభవ్‌రెడ్డి, నాయకులు రాందేవ్‌రెడ్డి, స్టేట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడు ప్రభాకర్‌రెడ్డి, జిల్లా సెక్రటరీ వెంకట్‌రెడ్డి, మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ మాణిక్యరెడ్డి, మొయినాబాద్ మండల అధ్యక్షులు మధుసూదన్, నాగరాజు, జ్ఞానేశ్వర్ తదితరులు ఉన్నారు.